RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :152 ‖ హైదరాబాద్ ‖ శుక్రవారం,జూలై 11, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి
# రంగం సిద్ధం

### అవి రాగానే ఊపందుకోనున్న ప్రక్రియ
### స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందే కార్డుల పంపిణీ

- ఎన్నికలపై స్పష్టత వస్తే పంపిణీ తేదీలు ఖరారు కానున్నట్లు సమాచారం
- ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ, కుటుంబసభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చడం వంటివి జరిగాయి.
- ఈ నెల 14 నుంచి పంపిణీకి అవకాశం

హైదరాబాద్

అర్హులకు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. కుటుంబ సభ్యుల పేర్లను కూడా పాత కార్డుల్లో చేర్చుతోంది. గత పదేళ్లుగా ఈ ప్రక్రియ నిర్వహించకపోవడంతో చాలా మంది అర్హులకు రేషన్‌కార్డులు దక్కలేదు. ఉచితంగా అందించే బియ్యం కోటా కూడా రాకపోవడంతో ఇన్నాళ్లుగా చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ, కుటుంబసభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చడం వంటివి జరిగాయి. ప్రస్తుతం వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేసి అందించనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి జారీ అయిన కార్డులు ఇప్పటికే జిల్లా పౌరసరఫరాలశాఖ కార్యాలయాలకు చేరాయి. ఆ తర్వాత జారీ అయిన కార్డులను కూడా పంపించే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రేషన్‌కార్డుల జారీ, కుటుంబ సభ్యుల పేర్లను చేర్పు, మార్పుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని మంత్రులు, అధికారులు పేర్కొంటున్నారు. చాలా మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు వారి పేర్లను పాత రేషన్? కార్డుల నుంచి తొలగించాలని అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. పేర్లు తొలగించిన వెంటనే కొత్త రేషన్? కార్డులకు అప్లికేషన్లను చేస్తున్నారు. మొన్నటి వరకు పాత కార్డుల్లోంచి పేర్లను తొలగించడానికి చాలా మంది అస్సలు అంగీకరించలేదు. దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే కొత్తకార్డులు జారీ కావడంతో ఒకరిని చూసి ఒకరు ఇలా చాలా మంది- మిగతా3లో



## కల్తీకల్లు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి

- రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలి
- “కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి
- ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి
- భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

## మీకు మేం ముఖ్యమో? కొండా ఫ్యామిలీ ముఖ్యమో?
# తేల్చుకోండి?



- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ కాంగ్రెస్ నేతలు అధిష్టానం వద్ద పట్టుబడుతున్నారు.
- ఈ సమావేశంలో కొండా మురళిపై చర్యలు తీసుకోవాల్సిందేనని క్రమశిక్షణా కమిటీకి తేల్చిచెప్పారు
- 'క్రమశిక్షణ కమిటి ముందుకు రావాలి అంటేనే అవమానంగా ఉంది
- తిట్లు తిన్నది మేము.. కమిటి కూడా మమల్ని పిలిచింది

హైదరాబాద్

తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ కాంగ్రెస్ నేతలు అధిష్టానం వద్ద పట్టుబడుతున్నారు. ఇదే అంశాన్ని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి వద్ద ప్రస్తావించిన నేతలు.. మీకు మేం ముఖ్యమో? కొండా ఫ్యామిలీ ముఖ్యమో? తేల్చుకోవాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. జులై10 గాంధీ భవన్‌లో కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కొండా మురళిపై చర్యలు తీసుకోవాల్సిందేనని క్రమశిక్షణా కమిటీకి తేల్చిచెప్పారు. 'క్రమశిక్షణ కమిటి ముందుకు రావాలి అంటేనే అవమానంగా ఉంది. తిట్లు తిన్నది మేము.. కమిటి కూడా మమల్ని పిలిచింది అంటే ఎలాంటి సంకేతం ఇవ్వాలనుకుంటున్నారని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కొండా మురళీపై చర్యలు తీసుకోవాల్సిందే. లేదంటే మాకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వండని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి - మిగతా3లో



## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు

- ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది
- వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు
- అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదు
- 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు.
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

- 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారుగా..
- నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదు
- రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



## గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

- కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు.
- దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది
- హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు



## మా చరిత్రను తొలగిస్తే ఇక మేమెవరం?

- ప్రధాని మోదీకి కేటీఆర్ ట్వీట్
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం
- తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బీజేపీ అధికారిక విధానమా?

హైదరాబాద్

భారతదేశ చిత్రపటం నుంచి తెలంగాణను తొలగించడం ఏంటని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణమన్నారు కేటీఆర్. ఇలా తమ చరిత్రను తొలగిస్తే ఇక - మిగతా3లో



## ఈ టైంలో సవరణ ఎందుకు..

- బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారు
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదు

## కూకట్‌పల్లి కల్తీ కల్లు కాటుకు ఐదుగురు బలి

- నిమ్స్ ఆసుపత్రిలో మరో 31 మంది చేరిక!
- కల్లు తాగిన కొద్దిసేపటికే బాధితులు వాంతులు చేసుకోవడం ప్రారంభించారు
- బాధితుల్లో ఎక్కువ మంది తరచూ కల్లు తాగుతుండడంతో వికారం వల్ల ఇలా జరిగి ఉంటుందని భావించారు
- కానీ పరిస్థితి విషమించడంతో మరుసటి రోజు ఉదయం ఆసుపతుల్లో ఒక్కొక్కరుగా చేరడం ప్రారంభించారు



హైదరాబాద్

కూకల్‌పల్లిలో కలకలం రేపిన కల్తీ కల్లు వ్యవహారంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. సోమవారం రాత్రి కూకట్‌పల్లి, కెపీహెచ్‌బీలకు చెందిన 5 కల్లు కాంపౌండ్లలో కల్తీ కల్లు సేవించి ఐదుగురు మరణించారు. మరో 31 మంది ఆసుపత్రి పాలయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన తాపీమేస్త్రీ సీతారాం (47), హైదర్‌నగర్‌కు చెందిన గృహిణి స్వరూప (61) ఉన్నారు. కూకట్‌పల్లిలో మరణించిన మరో ముగ్గురి పేర్లను పోలీసులు వెల్లడించలేదు. వీరు సేవించిన కల్లులో క్రియాటిన్ స్థాయిలు భారీగా పెరగడం వల్లనే మరణాలు సంభవించినట్లు దర్యాప్తులో తేలింది. - మిగతా3లో

## సంపాదకీయం

### నిషేధం విషయంలో వెనక్కి తగ్గినట్టేనా?

ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన రాజధానిగా అపఖ్యాతి మూటగట్టుకుంటున్న ఢిల్లీ నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించవలసింది పోయి కార్పొరేట్ కుట్రలకు తలవంచి ప్రజలపై మరిన్ని భారాలు మోపేందుకు వెనుకాడటంలేదని ఇటీవల పాతవాహనాలకు పెట్రోల్, డీజిల్ ఇవ్వకుండా నిషేధం విధించడం ద్వారా ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది. గత జులై 1 నుంచి 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలకు, 15 సంవత్సరాల కంటే పాతవైన పెట్రోల్ వాహనాలకు ఇంధనం నింపకుండా నిషేధం అమలు జరిపారు. అయితే ఈ నిషేధంపై ఢిల్లీ ప్రజలనుండి తీవ్రమైన వ్యతిరేకత, ఆగ్రవేశాలు వ్యక్తం కావడంతో మూడు రోజులకే ఢిల్లీ ప్రభుత్వం వెనకడుగు వేసింది. నిషేధాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ఈ నిషేధాన్ని అమలు చేయడం ద్వారా ఆటో మొబైల్ రంగంలో అమ్మకాలు పెరుగుతాయని, ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో భారీగా ఆదాయం చేకూరుతుందని అంచనా వేశారు. అంటే ప్రధానంగా కార్ల కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతోనే ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లువెల్లడవుతుంది. ఈ నిషేధం కారణంగా అత్యధిక ప్రయోజనం భారతదేశంలోని అతిపెద్ద కార్ల తయారీదారులలో ఒకటైన టాటా గ్రూప్ మాత్రమే పొందగలదు. ఢిల్లీలో కార్లపై ఈ నిషేధం ప్రధానంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చే ఓ స్వచ్ఛంద సంస్థ సిఫార్సుల ఆధారంగా జరగడం గమనిస్తే ఇదంతా ఓ పెద్ద కార్పొరేట్ మోసంగా స్పష్టం అవుతుంది. టాటా గ్రూప్‌లకు చెందిన ట్రస్ట్‌ల నుండి ప్రధానంగా విరాళాలు పొందుతున్న ఓ పర్యావరణ సంస్థ 2020లో విడుదల చేసిన నివేదిక సిఫార్సులను బట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి గతంలో షీలా దీక్షిత్ ప్రభుత్వం సమయం నుండే ఇటువంటి ప్రతిపాదనలు వస్తున్నాయి. అయితే అప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా వీటి అమలు పట్ల ఆసక్తి చూపలేదు. కానీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో టాటా గ్రూప్ నుండి భారీగా విరాళాలు పొందడంతో అధికారంలోకి రాగానే ఢిల్లీ ప్రభుత్వం దీని అమలు పట్ల ఆసక్తి చూపినట్లు విమర్శలు చెలరేగుతున్నాయి. మీడియాను ప్రభావితం చేయడంలో ఇతర కార్పొరేట్ కంపెనీలకు భిన్నమైన ప్రజాసంబంధాల వ్యవస్థ టాటా గ్రూప్‌కు ఉండడంతో ఈ నిషేధం వెనుక ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన ఇటువంటి అంశాలపై మీడియాలో చెప్పుకోదగిన చర్చలు జరగలేదు. 'ఈ నిర్ణయం లక్షలాది కుటుంబాల దైనందిన జీవితాలను, జీవనోపాధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. మా ప్రభుత్వం వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి పూర్తిగా కట్టుబడి ఉంది. పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాకోసం దీర్ఘకాలిక పరిష్కారాలపై పనిచేస్తోంది' అని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా తమ తప్పిదం నిర్ణయాన్ని అంగీకరిస్తూ పేర్కొనడం గమనార్హం. నిషేధం విధించే ముందు పర్యవసానాలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు 2018 నాటి సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తున్నది. 2018లో సుప్రీం కోర్టు తీర్పు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది. అదే విధంగా, 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వు కూడా 15 సంవత్సరాల కంటే పాత వాహనాలను బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేయడాన్ని నిషేధిస్తున్నది. అయితే, ఆ విధంగా మూకుమ్మడిగా ఇంధన నిషేధం సాధ్యం కాదని, సాంకేతిక సవాళ్ల కారణంగా దానిని అమలు చేయలేమని ఇప్పుడు ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి మంజిందర్ సింగ్ సిర్సా స్పష్టం చేస్తున్నారు. వాయు కాలుష్యం పర్యావరణంపై తీవ్ర దుష్ప్రభావం చూపడం, వాయు కాలుష్యంతో వాహనాల నుండి వచ్చే కాలుష్యమే ప్రధాన కారణం అవడం నిజమే అయినప్పటికీ ప్రపంచం ఎక్కడ కూడా వాహనాల వయస్సునుబట్టి వాటి కాలుష్య స్థాయిని నిర్ధారించే వరవడి లేదు. ఢిల్లీ ప్రభుత్వం విచిత్రంగా దీనిని కనుగొంది. ఢిల్లీలో, 62 లక్షల 'ఎండ్-ఆఫ్-లైఫ్' వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఈ నిషేధాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానితో నేరాలను నిరోధించలేని పోలీసులను పనికి, ఆసుపత్రులకు లేదా పాఠశాలలకు వెళ్లే వ్యక్తుల నుండి దాదాపు 200 వాహనాలను వెంబడించి స్వాధీనం చేసుకోవడానికి మోహరించారు.కేవలం ఢిల్లీలోకి ప్రవేశించడం లేదా పెట్రోల్ పంపుల వద్ద ఆగడం అనే 'నేరం' కోసం వాహనదారులను శిక్షించే ప్రయత్నం చేశారు. వారి వాహనాలను బలవంతంగా లాక్కొని పౌరులను వేధించడంతో వినూత్నమైన వేధింపులకు దిగడం ద్వారా ఢిల్లీ ప్రభుత్వం తీవ్రమైన అపఖ్యాతిని మూటగట్టుకుంది. ఈ వాహన యజమానులలో చాలామంది కేవలం ఏడు సంవత్సరాల ఈఎంఐలను చెల్లించడం పూర్తి చేశారు. ఇప్పుడు, వారు కష్టపడి సంపాదించిన వాహనాలను 'తుక్కు వాహనాలు'గా పరిగణించడంతో దిక్కుతోచక వారంతా దిగాలుపడ్డారు. ఢిల్లీలో వాయు కాలుష్యం చాలా ఎక్కువగా ఉండడంతో గాలి నాణ్యతను పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. అంటే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాలుష్య నియంత్రణ (పియుసి) జారీచేసే సర్టిఫికెట్లను ప్రభుత్వమే విశ్వసించలేని పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ పాత వాహనాలను ఒక పద్ధతి ప్రకార రోడ్ల మీదకు రాకుండా నివారిస్తాయి. వాహనాలను ఉద్గార ప్రమాణాలు, రహదారి యోగ్యత తనిఖీలు చేస్తాయి. అధిక కాలుష్యం కలిగించే వాహనాలను దశలవారీగా తొలగిస్తాయి.అంతేకానీ వాహనాల వయస్సును ప్రామాణికంగా తీసుకోవు. ముఖ్యంగా అమెరికాలో వాహనం వయస్సును ప్రామాణికంగా తీసుకోరు. కాలిఫోర్నియాలో స్మోగ్ చెక్ చేసి, వాహనాలు రోడ్డు మీద తిరగాలా? వద్దా? అనేది నిర్ణయిస్తారు. లండన్, పారిస్, బెర్లిన్ లలో సైతం తక్కువ ఉద్గార మండలం (ఎల్ఈజెడ్), అతి తక్కువ ఉద్గార మండలం (యుఎల్ఇజి) ఆధారంగా పాత వాహనాలను నిషేధించడం లేదా భారీ రుసుములు వసూలు చేయడం గానీ చేస్తారు. జర్మనీలో 3 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న అన్ని కార్లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత కఠినమైన రహదారి యోగ్యత, ఉద్గార పరీక్షలను చేస్తారు. అందులో పాస్ అయితేనే వాటిని రోడ్డు మీదకు అనుమతిస్తారు. ఢిల్లీలో 10 నుండి 15 సంవత్సరాల పాత వాహనాలకు ఇంధనం ఇవ్వొద్దని ప్రభుత్వం ఆదేశించడం దేశ రాజధానిలోని సామాన్య ప్రజలను దోచుకోవడానికి జరిగిన ఓ పెద్ద కుట్రగా మాజీ మంత్రి, ఆప్ నేత మనీష్ సిసోడియా ఆరోపించారు. 18 లక్షల కార్లు, 41 లక్షల బైక్‌లు ఢిల్లీలో ఉన్నాయని చెబుతూ మొత్తం 61 లక్షల కుటుంబాలు బిజెపి నిర్ణయం కారణంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విధానం వల్ల పేదలకు నష్టం చేకూరుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. వాహనాలను ఆధునీకరించాలని భావిస్తే, ఐరోపా, అమెరికా తరహా పద్ధతులను అవలంబించాలని, కఠినమైన, పారదర్శకమైన ఉద్గార పరీక్ష వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. గ్రీన్ జోన్లలో దశలవారీగా పాతవాహనాలను తొలగించాలని భావిస్తున్నారు. ఢిల్లీలో అమల్లోకి తేనున్న ఈ పద్ధతిని త్వరలోనే ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ అయితే అది శాస్త్రీయంగా జరగాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండటంతో నిషేధం అమలును నిలిపివేయక ఢిల్లీ ప్రభుత్వానికి తప్పలేదు. పలు సాంకేతిక సమస్యల వల్ల పాత వాహనాలకు ఇంధన నిషేధం కష్టసాధ్యమని గ్రహించినట్టు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా చెప్పడం గమనార్హం. అంటే, సాంకేతికమైన వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం కార్ల కంపెనీలకు ప్రయోజనం కల్పించడం కోసం, వారినుండి వస్తున్న ఒత్తిడుల మేరకు హడావుడిగా ప్రభుత్వం ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లు స్పష్టం అవుతుంది. తమ వాహనాలను ఎంతో ప్రేమతో చూసుకునే వ్యక్తులకు కష్టం కలిగించే బదులు, సరిగా నిర్వహించని వాహనాలను స్వాధీనం చేసుకునే ఓ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలపడం ద్వారా ఏదో విధంగా ఈ నిషేధాన్ని అమలు చేసే మార్గాల గురించి అన్వేషిస్తున్నట్లు సంకేతం ఇచ్చారు. పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేసిన ఎఎన్‌పిఆర్ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని, కొత్త హై సెక్యూరిటీ ప్లేట్లను గుర్తించలేకపోతున్నాయని, వాహన వయసు ప్రకారం స్క్రాప్ చేయలేమని వెల్లడైందని మంత్రి ఈ సందర్భంగా నిషేధం అమలులో ప్రభుత్వ నిస్సహాయతను వివరించారు. ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాలపై నిషేధం కొత్తది కాదు. కానీ పెట్రోల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిరాకరించడం ద్వారా దానిని అమలుచేస్తున్న విధానం కొత్తది. ఇంధనాన్ని తిరస్కరించే నిర్ణయం మధ్య తరగతిపై ప్రభావం చూపుతుంది. ఫిబ్రవరి 2025లో 27 సంవత్సరాల తర్వాత బిజెపి దేశ రాజధానిలో అధికారంలోకి వచ్చినప్పుడు గణనీయంగా మద్దతు ఇచ్చిన ఓటు బ్యాంకు ఇది. జులై 3న లోకల్ సర్కిల్స్ విడుదల చేసిన కొత్త సర్వే ప్రకారం, ఢిల్లీ వాహన యజమానులలో ఎక్కువ మంది (79 శాతం) 'పాత వాహనాలకు ఇంధన నిషేధం' నియమాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆచరణయోగ్యమైన శాస్త్రీయ మార్గాలను అనుసరిస్తుందని ఆశిద్దాము.

# కాలుష్యంతో 'అమ్మ' పోరాటం

అంతర్జాతీయ ఆధిపత్యం కోసం మానవ వినాశకర బాంబులతో యుద్ధాలకు పాల్పడుతున్నారు.ఈ విపరీత ధోరణితో మానవుడు సృష్టించలేని సహజ సంపదలను ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుదల చోటుచేసుకుంటున్నట్లు "క్లైమెట్ సెంట్రల్" తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలు ఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. భారత్‌లోనూ ఈవాతావరణం ఉందని "క్లైమెట్ సెంట్రల్" తన అధ్యయన పత్రంలో హెచ్చరించింది. గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతల నమోదు అనూహ్యంగా పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్నిసార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలుంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్‌లోనూ ఉన్నట్టు వెల్లడైంది. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాల్లో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజు వారి ఉష్ణోగ్రతలను విశ్లేషించింది. 2020కి ఐదేండ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం, ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించింది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపయినట్టు పరిశోధనలో గుర్తించింది. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కడం, ఏడాది పొడవునా ఉక్కపోత వాతావరణం ఉంటుంది. మరోవైపు అకాల వర్షాలు, చలికాలంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.వాతావరణంలో ఇంతలా మార్పులకు ప్రధాన కారణం పొల్యూషన్,పెస్టిసైడ్స్, ప్లాస్టిక్స్-పీపీపీగా నిర్ధారించింది. వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న హానికర ఉద్గారాలు భూతాపాన్ని పెంచేస్తున్నాయి.భూమి,వాయు, జల కాలుష్యాలు, అడ్డగోలుగా అడవుల నరికేయడంలాంటి మానవ చర్యల వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతున్నాయి. 78 దేశాల్లో 2020 నుంచి 2024 సంవత్సరాల్లో గర్భిణులకు ముప్పును పెంచే ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజుల సంఖ్య దాదాపు 30 అదనంగా పెరగడం ఆందోళన కలిగించే అంశం. బొగ్గు, చమురు, గ్యాస్ తదితర శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం ద్వారా ఏర్పడిన వాతావరణ కాలుష్యం. గర్భిణులపై ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. మన దేశంలోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36, సిక్కింలో 32, ముంబాయి లో 26 చెన్నరు, బెంగళూరు, పూణే నగరాల్లో అదనంగా ఏడు రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పదేండ్లలోనే చోటు చేసుకున్నాయి.ముప్పును తగ్గించడం ఎలా అంటే, అడవులను ఇష్టానుసారంగా నరికివేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కార్బన ఉద్గారాలను తగ్గించాలి.గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాలను ప్రోత్సహించాలి.ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ..సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన ఆ ప్రభావం మనపై కచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిహైడ్రేషన్, కండ రాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్ తదితర ప్రమాదకరమైన వాయువులే కాకుండా పది మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి.అధిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం, తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం, తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు లేదా ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మానవజాతి సృష్టికర్తలైన గర్భిణుల ఆరోగ్యం బాగుంటేనే భావితరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆరోగ్య భారతం నిర్మితమవుతుంది.

# భయాందోళనలకు గురి చేసిన స్కై లాబ్

స్కై లాబ్... ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియక పోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈ నాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షం లో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజు కున్నాయి. ఆ తర్వాత అంతరిక్షంలోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌర కుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసు కోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించు కున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాల పాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహా జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 -10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా,



సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణం లోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింప చేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనా పడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది.

తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించి నట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొన బోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణం లోకి ప్రవేశించి స్కై లాబ్ విచ్ఛిన్నమై పోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపై పడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8 న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి. ఇదిలా ఉంటే స్కై లాబ్ భూమిని ఢీకొని భారీ ప్రాణ, ఆస్తి తదితర నష్టం కలిగించ గలదనే ఉధృత ప్రచార నేపథ్యంలో...నాటి అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి... 1979 జూలై 11న ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో స్థానికుల సమక్షంలో, వేద పండితులతో కూడి భగవదారాధన లో గడపడం, ఆ తర్వాత హైదరాబాద్ కు తిరిగి వెళ్ళడం విశేషం..



రామ కిష్టయ్య సంగన భట్ల...

# జనాభా నియంత్రణపై అవగాహన ఉందా?

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్ధ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్ధ, జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నపుడే ఆ జనాభ్గా పరిమాణం పెరుగుతుంది. రోజు రోజుకు పెరిగి పోతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11 న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలుపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11-07-1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9 కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే.1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా.ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 2024 కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారత దేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు.2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం..రాష్ట్రంలో 2001-11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా7.8 బిలియన్ల కు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు, 2037 వరకు 9, మరియు 2055 వరకు 10 బిలియన్ల కు చేరనున్నట్లు అంచనా.

యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జూలై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7%. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితి అభిప్రాయ పడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూ అదుపూ లేకుండా పెరిగి పోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకో లేక పోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించి పోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై, శాపమై పోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగు తున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుమొహం పట్టడంతో ధరలు పెరిగి పోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్య అగాధం పెరిగి పోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కో గలుగు తున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలి చావులే దీనికి సాక్షీ భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగ స్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యము, ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఒకరి నొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూను కోకుంటే... ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కర లేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఎవయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాము. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతు రాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయ మని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యా వ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వాలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారం అవుతాము.

# తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేసిన రామాపురం గ్రామ భజన మండలి



గద్వాల జులై 10 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ శివకేశవ భజన మండలి భక్తులు గురువారము తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా శివ కేశవ భజన మండలి భక్తులు భజన చేసినట్టు, తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనలు ప్రతి సంవత్సరము నియమ నిష్టతతో స్వామివారి సన్నిధిలో భజనలు చేస్తామని, అక్కడ భజనలు చేయడం వల్ల తమ జీవితం ధన్యమైనట్లు భావిస్తామని తెలిపారు. ఈ భజన మండలి లో రామాపురం గ్రామానికి చెందిన 15 మంది భక్త మండలి భక్తులం భజన చేస్తామని, స్వామివారి దగ్గర భజన చేయడం వల్ల తమ మనసు పులకిస్తుందనీ భజన భక్తులు అన్నారు. రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి భక్తులు తిరుమల తిరుపతిలో భజనల్లో చేయడం వల్ల తమ గ్రామ కీర్తి, ప్రతిష్టలు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా పాగుతాయని భజన చేసిన బృందానికి ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలతో పాటు మండల తాలూకా జిల్లా స్థాయి ప్రజలు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మధిర పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



మధిర జూలై (వుదయం ప్రతినిధి) బిజెపి మధిర పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మానవ చరిత్రలో మనిషి పరిణామం చెంది, పరిపక్వత పొంది, ఈ మనుగడలో మానవులను మహామహులుగా తీర్చిదిద్ది, చివరికి పరమాత్మను తెలుసుకోవడానికి కారణమైన గురువులందరికీ గురు పౌర్ణమి సందర్భంగా శతకోటి పాదాభివందనాలు,గురువు అంటే గురు అనే శబ్దానికి చీకటిని పోగొట్టేవాడు అని కూడా అర్థం ఉంది చీకటి అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానం అనే వెల్తురు చూపించే గురువు కి గురుపౌర్ణమి సందర్భంగా పూజ్యులు వనం వెంకట వరప్రసాద్ రావు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ రిటైర్డ్, బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,జిల్లా నాయకులు రామ్ శెట్టి నాగేశ్వరరావు, చిలువేరు సాంబ శివరావు, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, గుండాల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు డివిఎన్ సోమేశ్వరరావు, వగడాల నాగేంద్రబాబు,బియ్యవరపురామకృష్ణ,దోర్నాల రవీందర్,బొడ్డు మాధవసాయి,ఎండి గౌస్, పింజారి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# మధిర సాయిబాబా మందిర నిర్వాహకులు పబ్బతి రవికుమార్ ని ఘనంగా సన్మానం



మధిర జూలై 10 (వుదయం ప్రతినిధి) గురు పౌర్ణమి సందర్భంగా మధిర శ్రీ సాయిబాబా మందిరంలో మందిర నిర్వాహకులు పబ్బతి రవికుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు ఆధ్వర్యంలో పబ్బతి రవికుమార్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి సందర్భంగా పబ్బతి రవికుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు.పబ్బతి రవికుమార్ అనేక సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకర విషయం అన్నారు. మధిర ప్రాంత వాసులకు అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తూ వారి ఉన్నతికి పాటుపడటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, వేముల తిరుపతిరావు, కురువెళ్ల కృష్ణ, కుంచం కృష్ణారావు, భువనగిరి నారాయణరావు, యార్లగడ్డ నరసింహారావు, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ నిర్వహించిన

## -జిల్లా వ్యవసాయ అధికారి వి,బాబురావు


జులై 10 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం లోని లోని నాచారం ముద్దుల గూడెం నాగుపల్లి దమ్మపేట పట్టణంలో గల అన్ని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబు రావు తనిఖీలు నిర్వహించారు మండలంలో ఉన్న ఎరువుల లభ్యత గురించి పరిశీలించడం జరిగింది రైతులు ఎరువులు మరియు పురుగుమందులు కొనుగోలు చేయనప్పుడు జాగ్రత్తలు పాటించవలసిందిగా తెలపడం అయినది మరియు అధికంగా నత్రజని ఎరువులు వాడటం వలన పైరు ఏపిగా పెరగటమే తోపాటు ఎక్కువగా ఆశించే పరిస్థితి ఉంటుంది అదేవిధంగా అధికంగా యూరియా ఎరువు వేయటం వలన 100 శాతానికి 70 శాతం భూమిలో కల సి వృధాగా పోవడమే కాకుండా మొక్క 30% మాత్రమే ఉపయోగించుకుంటుంది కావున రైతులు ఎరువులు వాడినప్పుడు వ్యవసాయ శాఖ వారి సలహాలు పాటిస్తూ ఏ పంటకు ఎంత మోతాదు ఎరువులను వాడాలో అంతే వాడవలసిందిగా తెలపడం అయినది ఈ



తనిఖీల్లో భాగంగా మండల వ్యవసాయ అధికారి శీలం,చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులుఅవసరం అవసరం మేర మాత్రమే ఎరువులు కొనుగోలు చేయవలసిందిగా కోరడమైనది

# శంభు లింగేశ్వర స్వామి నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలను స్వీకరించిన నాగేల్ల శంబిరెడ్డి

## -అహర్నిశలు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా నాగేల్ల శంబిరెడ్డి



మేళ్లచెరువు /హుజూర్నగర్ జులై 10 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానమునకు కమిషనర్ దేవాదాయ శాఖ ఉత్తర్వుల ననుసరించి నాగేల్ల శంబిరెడ్డి కార్యనిర్వహణ అధికారిగా రిపోర్ట్ చేయుట జరిగినది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రస్తుతము ఇన్చార్జి కార్యనిర్వాహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న గుజ్జుల కొండారెడ్డి నాగేల్ల శంబిరెడ్డిని కార్యనిర్వహణాధికారిగా పూర్తి చార్జీ అప్పగించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ రేవియేషన్ కమిటీ చైర్మన్ సాగంరెడ్డి శంబిరెడ్డి , కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనంజయ శర్మ ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు



అలంపూర్ జూలై 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని న్యూ కాకతీయ హైస్కూల్ కు చెందిన రెండు బస్సులను గురువారం రవాణాశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బస్సులు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, అవసరమైన పత్రాలు లేని వాహనాలపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలు తప్పవన్నారు.

# ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం



గద్వాల జులై 11 (వుదయం ప్రతినిధి) కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీనివాసుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఐజ పట్టణానికి చెందిన నవీన్ పర్ణిక దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు, అర్చకులు మధుసూదనాచారి, రవి, వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.

# మంగలి ఒంపుదగ్గర పైప్ులైన్ల పనికి భూమి పూజ



మరికల్ మండల జులై 10 (వుదయం ప్రతినిధి) కేంద్రంలో ఇబ్రహీంపట్నం రోడ్డుకు గురువారం మంగలి ఒంపు దగ్గర పైప్లైన్ పనులకు పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి భూమి పూజ నిర్వహించారు వర్షాకాలం రైతులు కులాలకు పోవడానికి మరియు కూలీలకు పనులు చేసే వారికి ఇబ్బందులు అవుతున్నామని అందుకోసం తమ సొంత నిధుల కింద పైపు పైపులైను పండ్లు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సూర్య మోహన్ రెడ్డి ఓబిసి జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ బెల్గుంది ఈరన్న మండల యువకు అధ్యక్షుడు ఆంజనేయులు మార్కెట్ డైరెక్టర్ వనితమ్మ మాజీ ఎంపిటిసి గోపాల్ రామన్ గౌడ్ రాయుడు గోవర్ధన్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గులాం భౌతిక దేహానికి నివాళులు అర్పించిన

## -పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్



అలంపూర్ జూలై 10 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం 17వ వార్డు టీచర్స్ కాలనీలో గులాం సాబ్ మరణించారన్న వార్త తెలుసుకున్న అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ (న్యాయవాది) వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో మధు మాస్టర్ మిత్రబృందం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తురక కాషా సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



గద్వాల జులై 10 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మరి రాష్ట్ర గౌరవ సలహాదారులు చోటే హుస్సేన్ మియా ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు ఖాజావలి ఉపాధ్యక్షులు రుఖ్మతుల్లా ప్రధాన కార్యదర్శి సమీ ఉల్ల సహాయ కార్యదర్శి రహమతుల్లా జిల్లా ఇన్చార్జ్ షరీఫ్ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు వలి మాట్లాడుతూ తూర్కాశ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని విద్యాపరంగా ఆర్థికపరంగా వెనుకబడి ఉన్నారని తూ కాశకులాన్ని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు

# గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

## -సిపిఐఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ

నారాయణపేట టౌన్ జూలై 10(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ వీధిలో నివసిస్తున్న చేనేత కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదురింటి నర్సింలు జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951 సంవత్సరంలో ఏర్పడిందని అందులో దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరపున వంద మందికి ఇండ్లు నిర్మించి, ముట్లతో సహా ఇళ్లను అప్పగించారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీరికి ప్రస్తుతం ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఇండ్ల పట్టాలను ఇప్పించాలని వారు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. చేనేత మగ్గాల పై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు. నారాయణపేట



పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచిన్, నవీన్, నిఖిల్, నరేష్, అభి, జై, రాకేష్, శ్రీధర్, గణేష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన

## -ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ జూలై 10 (వుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజక వర్గలో అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు ఎమ్మెల్యే విజయుడు గురువారం అయిజ, ఇటిక్యాల, ఎర్రవల్లి, రాజోలి, ఉండవెల్లి మండలాలకు చెందిన కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ 289 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ఆలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి స్కీం పేద ప్రజలకు అందేలా నా వంతుగా కృషి చేస్తానని అది నా బాధ్యత అని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన సమీకృత మార్కెట్

## -బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి

అలంపూర్ జూలై 10(వు దయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ లోని సమీకృత మార్కెట్ భవనమును 3 కోట్ల రూపాయలతో నిర్మించి ప్రస్తుతం నిరుపయోగంగా ఉంచిన మార్కెట్ ను భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సమీకృత మార్కెట్ భవనము ను ప్రజలతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఈ భవనాన్ని కూరగాయలు, పూలు, పండ్లు, మాంసపు విక్రయదారులకు, వినియోగదారుల కోసం నిర్మించారు. కానీ ప్రస్తుతం మున్సిపాలిటీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ మార్కెట్లో ఎలాంటి క్రయ విక్రయాలు లేకపోవడంతో ఇది పూర్తిగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. సమీకృత



మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురండని, పలుమార్లు మున్సిపల్ అధికారులను, అడిషనల్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ కి మొరపెట్టుకోవడం జరిగింది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యాపారులకు అవకాశం కల్పించి, స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. అధికారులు, ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నట్లయితే, పూర్తిస్థాయిలో హద్దు, అదుపు లేకుండా, అసాంఘిక కార్యక్రమాలు చెలరేగి పోతాయని తెలిపారు. సమీకృత మార్కెట్లో వీధి దీపాలు, సి.సి రోడ్లు, సీ.సీ కెమెరాలు, మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురాలేని పక్షంలో, సంబంధిత అధికారులు మున్సిపాలిటీ కమిషనర్, కలెక్టర్ తక్షణమే విధుల్లో నుంచి తప్పుకోవాల్సిందిగా, భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు కే.రాజశేఖర్, టి.నరసింహులు, మాధవాచారి, వీరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బీసీలకు ఆంక్షలు లేకుండా అవకాశం కల్పించండి

## -ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక



నారాయణపేట టౌన్ జూలై 10(వుదయం ప్రతినిధి) ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎలాంటి ఆంక్షలు లేకుండా అవకాశం కల్పించాలని బిసి ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజు ప్రజాపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం లింగం గౌడ్ లు నారాయణపేట ఎమ్మెల్యే, టి పి సి సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించి లాభం జరగాలంటే తెలంగాణలోని పంచాయతీ రాజ్ చట్టం 2018 ని మార్చాలని ఎన్నికల్లో ఎలాంటి ఆంక్షలు లేకుండా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.గత ప్రభుత్వ హాయంలో తెలంగాణలోని ప్రజలను ఆకాంక్షలను ఆశయాలను పంచాయతీరాజ్ చట్టం 2018 తీసుకువచ్చి సర్పంచులకు ఎంపీటీసీలను ఎంపీపీ లను, స్థానిక సంస్థల అధికారులకు ప్రభుత్వ శాఖలో ఉన్న అధికారులకు సొంత నిర్ణయం తీసుకునే అధికారాలు లేకుండా చేసిందన్నారు. సర్వాధికారాలు జిల్లా కలెక్టర్ కి మాత్రమే కల్పించి ప్రతి వ్యవస్థను సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మీ హయాంలోనైనా ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో కల్పించి సొంత నిర్ణయం తీసుకుని అధికారం కల్పించాలంటే పంచాయతీ రాజ్ చట్టం 2018ని మార్చి రిజర్వేషన్లలో మహిళా రిజర్వేషన్ కోటలో బీసీ మహిళల వాటా నిర్ణయించాలని వారు కోరారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆంక్షలు లేకుండా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. తెలంగాణలో పంచాయతీరాజ్ చట్టం 2018 సవరించి దాని స్థానంలో పాత చట్టాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాల్సిందిగా బీసీ ఐక్యవేదిక తరపున వారు ఎమ్మెల్యేను కోరారు.

# విద్యార్థులతో మంత్రి ముచ్చట్లు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జులై 10 (వుదయం ప్రతినిధి) ఏం చదువుతున్నావ్ బాబూ. స్కూల్లో టీచర్లు చదువు బాగా చెబుతున్నారా.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. మీకు ఇచ్చిన యూనిఫామ్ నచ్చిందా.. తల్లికి వందనం డబ్బులు మీకు అందాయా.. ఎంత డబ్బులు వచ్చాయి.. 13 వేలే వచ్చాయా.. మరి మరో రెండు వేలు ఎవరు తీసుకున్నారు... అంటూ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. రామచంద్రపురంలోని రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ ఆద్యాంతం వినూత్నంగా.. ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సుభాష్ విద్యార్థులతో మమేకమై వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను స్కూల్ విద్యార్థులు నడిగి తెలుసుకున్నారు. తొలుత ఆకుల తారకేశ్వర్ అనే ఏడవ తరగతి విద్యార్థిని వేదిక పైకి పిలిచి మంత్రి మీ స్కూల్లో పరిస్థితిలు ఎలా ఉన్నాయి అని అడగగా.. అన్ని చాలా బాగున్నాయి అన్నారు యూనిఫాం చాలా బాగుంది.. చక్కగా బుక్స్ అన్నీ ఇచ్చారు.. మధ్యాహ్నం భోజనం కూడా బాగుంటుంది.. మా అమ్మ అకౌంట్లో ప్రభుత్వం వేసిన డబ్బులు కూడా పడ్డాయి ..అంటూ చిరునవ్వుతో ధైర్యంగా వివరించాడు. దీనికి మంత్రి సుభాష్ స్పందిస్తూ ఎంత సొమ్ము మీ అమ్మగారి అకౌంట్లో పడ్డాయి.. అని ప్రశ్నించగానే.. 13 వేలే పడ్డాయి సార్ అంటూ చురుగ్గా జవాబు ఇచ్చాడు.. అదేంటి 15 వేలు పడాలి కదా.. మిగిలిన 2 వేలు ఎవరు తీసుకున్నారు..నేనా... లోకేష్ గారా అని నవ్వుతూ ప్రశ్నించడంతో ఆ విద్యార్థి స్కూల్ డెవలప్మెంట్ కి ఇచ్చాను సార్ అంటూ గడుసుగా సమాధానం చెప్పి అందరిని విస్మయానికి గురి చేశాడు.. పర్లేదు అన్ని విషయాలు బానే తెలుసుకున్నావు అంటూ మంత్రి సుభాష్, రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం మంత్రి సుభాష్ విద్యార్థుల మధ్యలోకి వెళ్లి నేలపై కూర్చొని విద్యార్థులతో పలు ప్రశ్నలు వేసి ముచ్చటించారు. విద్యార్థినులు అనిత జ్యోతి, అలేఖ్య, అమ్ములు, బేబీ కళ్యాణి తదితరులు.. మంత్రితో ముచ్చటిస్తూ మీరు చాలామంది పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారని పేపర్లలో చూసాము సార్.. చాలామంది చెబుతుంటే విన్నాము కూడా.. మీరు చాలా మంచి మంత్రి .. మీరు గ్రేట్ అంటూ మంత్రితో కరచాలనం చేసి మురిసిపోయారు. మంత్రి సుభాష్ నేలపై కూర్చొని విద్యార్థులతో సమానంగా కలిసిపోయి వారితో ముచ్చటిస్తుంటే.. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి టీచర్స్ పనితీరు, హైస్కూల్లో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం విత్తనాల సుబ్బారావు, ఇన్చార్జి హెచ్ఎం ఎన్ఎస్ పద్మావతి లు విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ టెన్త్ లో మంచి ఉత్తీర్ణత ఫలితాల సాధనకు కృషి చేశారని .. హైస్కూల్ విద్యాభివృద్ధికి నిత్యం పాటుపడుతున్నారని పేరెంట్స్ అంతా ముక్తకంఠంతో మంత్రి సుభాష్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో మంత్రి సుభాష్ హెచ్ఎం సుబ్బారావు, పద్మావతి ఇరువురిని అభినందించారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు**



నాగర్ కర్నూల్ జూలై 10(వుదయం ప్రతినిధి) ప్రైవేట్ విద్యా సంస్థలలో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు ఇవ్వాలని విద్యా హక్కు చట్టంలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు అని వెంటనే అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుషరాములుఅన్నారు గురువారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఐఐటి అని మంచి మంచి పేర్లు పెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పుట్టగొడుగుల్లాక ప్రైవేట్ విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని నియమ నిబంధన లేకుండా పాఠశాలలను నడిపిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అని అన్నారు అధికారులు తమ వాటా కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప పేద మధ్యతరగతి ప్రజానీకం గురించి వారి పిల్లల గురించి ఆలోచన చేయడం లేదని అన్నారు ఇంటర్నేషనల్ నేషనల్ స్కూల్స్ అంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు ఫీజులుగా తీసుకుంటున్నారని అన్నారు జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు పెట్టాల్సి ఉన్న అది ఎక్కడ కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు అశోక్ సహాయ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు

# కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**-నిర్మాణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్**

హనుమకొండ, జూలై 10(వుదయం జిల్లా ప్రతినిధి) : కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున కాజీపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు



సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మన్నాపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి





గద్వాల జూలై 10 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని మన్నాపురం ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి సందర్శించారు. సందర్శనలో భాగంగా ఉదయం ప్రార్థన సమయంకంతా పాఠశాలకు వచ్చి విద్యార్థుల "ముఖ హాజరు" (FRS) ను పర్యవేక్షించడం జరిగింది.

అలాగే మధ్యాహ్న భోజనము వంటలను శుభ్రంగా చేయాలని, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారము విద్యార్థులకు అందించాలని, వేడివేడిగా ఆహార పదార్థాలు వండి ఇవ్వాలని, వారానికి మూడు గుడ్లు కచ్చితంగా విద్యార్థులకు అందజేయాలని తెలియజేయడం జరిగింది. పాఠశాల యొక్క పరిసరాలను శుభ్రంగా ఉంచి పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాలలో పనిచేసే స్వచ్ఛ కార్మికులకు తెలియజేయడం జరిగింది. పాఠశాలలో గల ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరుకావాలని, మరియు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ 100% ఉండే విధంగా కృషి చేయాలని, అలాగే బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని, ఈ నెలాఖరు వరకు సిలబస్సు పూర్తి చేసి ఎఫ్ఏ1 పరీక్షలు నిర్వహించాలని వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సిఆర్పి నరసింహులు పాల్గొనడం జరిగింది.

# వదంతులు నమ్మవద్దు

**-తప్పుడు ప్రచారాలు చేసే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవు**

**-రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్**




రామకృష్ణాపూర్/జూలై 10 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలోనీ కాకతీయ కాలనీకి చెందిన గొల్లపల్లి శ్రీనాథ్ తండ్రి శ్రీనివాస్ వయస్సు 25 అను యువకుడు ఇటీవల చనిపోయాడు. ఈ విషయం పై మృతుడి తండ్రి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన దరఖాస్తు ప్రకారం రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనే విషయం పట్టణంలోనీ ప్రజలందరికి తెలిసినదే. ఈ విషయంలో మృతుడి తండ్రి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి, మృతుడి మరణానికి సరైన కారణం తెలుసుకోవడానికి గాను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదిక రావాల్సి ఉన్నదని, ఆ నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్ఐ తెలిపారు. ఒకవేళ మృతుడు శ్రీనాథ్ చనిపోవడానికి పట్టణ లోని ప్రయివేట్ వైద్యుడు వేసిన ఇంజక్షనే కారణం అనీ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదికలో కనుక వచ్చినట్లయితే ఆ నివేదిక ఆధారంగా ప్రయివేట్ వైద్యుడి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# యూనివర్సిటీ భూములను కాపాడుకుందాం

**– కేయూ భూములను కాపాడాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

హసన్ పర్తి, జులై 11(వుదయం ప్రతినిధి) :అన్యాక్రతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములకు హద్దులు నిర్మించి, ప్రహరి గోడ నిర్మించాలని, గత నెల 17వ తారీఖున యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కి పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు విశ్రాంత అధ్యాపకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మంలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృశ్య కొంత భూమిని తీసుకున్నదని, కబ్జా కోరలు కొంత భూమిని ఆక్రమించారని ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20 నుండి 30 ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల కొరత ఏర్పడుతుంది. కావున యూనివర్సిటీ భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది. కావున యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల



బాధ్యులు పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గద్దం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివకుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్ కుమార్, డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్,శేఖర్, సురేష్, నరేష్ యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

# పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట టౌన్ జూలై 10(వుదయం ప్రతినిధి) రక్తదానం చేసి ప్రాణదాతలుగా, ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో షిరిడి సాయి మందిరంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రారంభించారు. గత 9 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న 1985 - 87 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన స్నేహ మిత్ర మండలి సభ్యులను అభినందించారు. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రక్తదాతలను అభినందించారు. ప్రస్తుత పరిస్థితులలో రక్తదానం చేయవలసిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని సందర్శించిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్నేహ మిత్ర మండలి సభ్యులను అభినందించారు. ఈ శిబిరంలో 74 యూనిట్ల రక్తం రక్తదాతల నుండి సేకరించినట్లు స్నేహ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ డి మదన్ రెడ్డి ,డాక్టర్ బాలాజీ సింగాడే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, డి మల్లేష్, టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, గుత్తి రమేష్, సైదప్ప ,గోపాలకృష్ణ ,జగన్నాథ్, విజయ్ కుమార్,





చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు, తరుణ్ రామ్ ,మిర్చి వెంకటయ్య,కాశ్మీర్ హనుమంతు, షిరిడి సాయి హనుమాన్ మందిరం సభ్యులు బాలాజీ, సతీష్, దిలీప్ కుమార్ ,నందు పటేల్ ,ఇండియన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# మానవ అక్రమరవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్**

హనుమకొండ, జూలై 10(వుదయం జిల్లా ప్రతినిధి) : మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని, మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా విభాగం ఆధ్వర్యంలో సీపీ, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రవి ఆదేశానుసారం హన్మకొండ కుమారపల్లి ప్రభుత్వ మార్కజి ఉన్నత పాఠశాల లో మానవ అక్రమ రవాణా, బాలల సంక్షేమం పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ 10 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఇలాంటి కిషోర్ దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉంది గనుక అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియజేశారు. బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్నేహపూర్వక వాతావరణ ఏర్పరచాలని, అపరిచితులతో చనువుగా ఉండకూడదని, మొబైల్ ఫోన్ వాడకం తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని చెప్పినారు. ముఖ్యంగా పిల్లలను భిక్షాటన చేయించడం, మాదకద్రవ్యాల సరాపరకు వాడుకోవడం, బాల



కార్మికులుగా మార్చడం, యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యల్లోకి దింపడం, బాల్య వివాహాలు వంటివి మీ దృష్టికి వస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. 1098, 100, 1930 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ అవగహన కార్యక్రమం లో సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి, పీసీ రామారావు, మార్కజి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు మెగా డ్రైవ్

జులై 10 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దురదపాడు మరియు లింగాలపల్లి గ్రామములో , దమ్మపేట మండలంలో శ్రీ కోర్సా వెంకటేశ్వర రావు 10.00,పొట్ట చుక్కమ్మ 6.00 ఎకరాల్లో ఆయిల్ పామ్ క్షేత్రంలో మెగా ఆయిల్ పామ్ డ్రైవ్ ను టి.జి ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ, వారి ఆద్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు మెగా డ్రైవ్ నిర్వహించడం జరిగింది. మేగా ప్లాంటేషన్ లో బాగం గా గురువారం దమ్మపేట మండలం లో 147 ఎకరాల్లో 63 రైతులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు డీ.ఓ రాధాకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్లు సతీష్, అప్పారావు ,యర్షద్ అలాగే రైతులు,సోయం ప్రసాద్ ,మడకం రాజేష్ ,ఎర్రా వసంత రావు ,తుమ్మల శేషబాబు , కాసాని ప్రసాద్ , కాసాని మంగేశ్వరావు ,బుక్క గంగాధర్ గ ఇంకా ఆ గ్రామంలో రైతులు పాల్గొన్నారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, ప్రభుత్వ రాయితీలు మొదలైన అంశములు రైతులకు వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ తోటలు ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరము నుండి గెలలు దిగుబడి మరియు ఆదాయం మొదలవై 35 సంవత్సరాల వరకు దిగుబడి మరియు ఆదాయం పొందవచ్చును. ఆయిల్ పామ్ తోటలో 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో లాభం పొందవచ్చును. 4 సంవత్సరాల వరకు పంట యాజమాన్యం, నిర్వహణ మరియు అంతర పంటల సాగు గాను ఎకరానికి రూ. 4200/-ల చొప్పున ప్రభుత్వం రాయితీ అందజేయబడును. ఈ ఆయిల్ పామ్ పంటకు కోతులు, మరియు దొంగలు బెడద, దళారీ వ్యవస్థ లేదు, రైతు పండించిన గెలలు కు ఖచ్చితమైన మార్కెటింగ్ వ్యవస్థ సదుపాయం కలదు ఉండదు.

-రైతుకు రూ.1,00,000/- నుండి రూ.1,50,000/- వరకు ఎకరానికి



స్థిరమైన ఆదాయం వచ్చును.

-మొక్క జొన్న పంట ఆశించే కత్తెర పురుగు మరియు పత్తి పంట ఆశించే గులాబీ రంగు పురుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున మొక్క జొన్న మరియు పత్తి చేపట్టే అందరూ ఆయిల్ పామ్ సాగునకు మొగ్గుచూపవలెను.

ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ.17000/- నుండి రూ.21,000/- వరకు ఉన్నది కావున నీటి వసతి గల ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ చేపట్టటకు మొగ్గుచూపాలి. నిర్వహణ, యాజమాన్యం,ఎరువులు, కూలీ ఖర్చులు చాలా తక్కువ. ఒక ఎకరానికి 8-10 టన్నులు దిగుబడి వస్తుంది. బ్యాంకులు కూడా లోన్లు ఇవ్వడానికి మ0దు0టాయి. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు కూడా ఈ జిల్లాలోనే రెండు ఉన్నాయి. 10ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఉన్నట్లైయితే ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగితో సమానంగా ఆదాయం పొందవచ్చును. ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఫీల్డ్ ఆఫీసర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు అని వారు తెలియజేశారు

## భాజన్నను సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూలై 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయిలాపుర్ రోడ్డు లో గల పెద్దమ్మ దేవాలయ వద్ద ప్రకాశం రోడ్ ముదిరాజ్ సంగం నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటివల జరగగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తుపాకుల భాజన్న ను శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఇళ్ల జాగలు రాని అర్హులకు న్యాయం చేయాలని వినతి: సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ



భద్రాద్రి కొత్తగూడెం జులై 10 (వుదయం ప్రతినిధి)చుంచుపల్లి మండల పరిధిలోని ధన్బాద్ పంచాయతీ మాయాబజార్ వీకే 7 ఓసి ప్రభావిత ప్రాంతంలో నివసిస్తున్న అర్హులందరికీ ఇంటి జాగా తో పాటు ఇండ్ల నిర్మాణానికి కూడా సహాయాన్ని అందజేస్తామని 3/10/2023 రోజున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇచ్చిన హామీ మర్చిపోకుండా 6/07/2025 రోజున తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల జాగల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఇళ్ల జాగలు పంపిణీ చేసిన లిస్టులో 5 ఇంక్లైన్ మాయాబజార్ లో నివసించే కొంతమంది అర్హుల పేర్లు రాలేదనే విషయం కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి మాయాబజార్ లిస్టులో లేని అర్హులకు మళ్లీ సర్వే చేయించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని అర్హులకు కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమిష కవి కావ్యాంజలి ,ధనసరి లక్ష్మి ,పదం శ్రీను ,ఓర్సు అనూష ,దుబ్బాల నాగమల్లేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

### -జిల్లా కలెక్టర్ కు వినతి అందజేసిన పి డి ఎస్ యు




నారాయణపేట టౌన్ జూలై 10(వుదయం ప్రతినిధి) పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పీడీఎస్ యు నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్, జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా, ప్రభుత్వ విద్యా ప్రాధాన్యతను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. అంతకంటే ముందు నారాయణపేట జిల్లా కేంద్రంలో సెంటర్ చౌక్ నుంచి, సత్యనారాయణ చౌరస్తా, కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మీదగా, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి.ఎస్.యు ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ కు పోకుండా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు ఆందోళన చేపట్టారు. జిల్లా సెంటర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓల్డ్ భవనం తొలగించి, పీ. హెచ్. ఎస్ పాఠశాలకు నిధులు మంజూరు చేసి, నూతన భవనం నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షులు గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా కోశాధికారి మహేష్ , నాయకులు గణేష్ ,సురేష్,రాజు, కృష్ణ,అంజి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి:

### -బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ




బెల్లంపల్లి, జూలై10 (వుదయం ప్రతినిధి) ఓటరు నమోదు ప్రక్రియ, సవరణ ను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని ఓ పాఠశాలలో బిఎల్వోలకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు జాబితాలో నకిలీ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి తొలగించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫారం 6, 7, 8 ముఖ్యమైనవని వీటిలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, డిటి హమీద్, ఆర్ ఐ లు మురళీధర్ రావు, రమేష్, బిఎల్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



బెల్లంపల్లి, జులై10 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం అచలపూర్లో ప్రసుద్ది గాంచిన వేదపాఠశాలలో గురువులకు బిజెపి ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడే ఎంతో మంది వేద పండితులను తయారు చేసిన వేద పాఠశాల మన జిల్లాలో ఉండడం గర్వకారణం అన్నారు. గురువులను అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని, గురువు లేని విద్య గుడ్డి విద్య అని అన్నారు. శాలువాతో సత్కరించి, పూల మాల వేసి ఘనంగా సన్మానం చేసారు. ప్రతి వ్యక్తి గురువుని గుర్తించి గురువుని తలుచుకున్న తరువాతనే భగవంతుని తలుచుకోవావడం మన భారతదేశం యొక్క సంస్కృతి గొప్పతనం అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నౌనూరీ సుధీర్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు పట్టి వెంకటకృష్ణ, దుర్గం అశోక్, ఉపాధ్యక్షులు పులుగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఏముర్ల ప్రదీప్, తాండూర్ మండల అధ్యక్షులు దూడపాక భరత్, మండల ఉపాధ్యక్షులు కొండు రవి, రేవెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్, ఉప్పుట్ల దుర్గచరన్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, ప్రధాన కార్యదర్శి అద్వాల సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మెల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి.





రంగారెడ్డి జిల్లా : జూలై 10(వుదయం ప్రతినిధి) గురువారం రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ నందు భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా సీఈఓ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పునర్విభజనలో భాగంగా భవిష్యత్తులో జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నందున ఈవీఎంలు భద్ర పరిచేందుకు అదనపు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సీఈవో, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన కలెక్టర్, త్వరలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉచిత వైద్య శిబిరం.



నర్సంపేట వుదయం ప్రతినిధి జూలై 10. నర్సంపేట పట్టణంలోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 12/7/2025 శనివారం రోజున ఉదయం 10:30 గంటల కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించుట జరుగునని ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ శిబిరంలో బీపీ షుగర్ జనరల్ చెకప్ చేసి తగు రీతిలో ఉచితంగా మందులు ఇవ్వబడుననీ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, వేమిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగాపరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్/రాయపర్తి జూలై 10(వుదయం ప్రతినిధి) : మండలం కేశవపురం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన పెందుర్తి శంకరమ్మా ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపతి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోలుగూరి పున్నమయ్య, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతులు మీదుగా పి హెచ్ డి పట్టా పొందిన కంది బండ గ్రామ వాసి



మేల్లచెరువు/హుజుర్నగర్ జులై 10(వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామానికి చెందిన పత్తిపాటి చిన రామయ్య, ధనమ్మల కుమారుడు పత్తిపాటి వెంకటేశ్వర్లుకు కాకతీయ యూనివర్సిటీ ఏడ్యూకేషన్ విభాగ పరిశోధకుడిగా డాక్టరేట్ ప్రకటించినది.”ఏ స్టడీ ఆన్ ది అవేర్నెస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆర్. టీ ఈ -2009 యాక్ట్ ఎమాంగ్ ద టీచర్స్ - అనే అంశం పై పరిశోదాత్మక సిద్ధాంత గ్రంధానికి వెంకటేశ్వర్లు కి డాక్టరేట్ ప్రదానం చేశారు.చిన్ననాటి నుండి తన విద్యాబ్యాసం అంతా ప్రభుత్వ విద్యాసంస్థలలోనే అభ్యసించి ఎన్నో కష్టాలను అనుభవించి డాక్టరేట్ పొందడం చాలా అందంగా ఉంది అంటూ తల్లిదండ్రులు, స్నేహితులు, గ్రామస్తులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవోపేతంగా మాతా మాణికేశ్వరి జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ జూలై 10(వుదయం ప్రతినిధి) నారాయణపేట పగడి మారి రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ మాణికేశ్వరి మాత వ్యాసాశ్రమంలో అమ్మవారి 92వ జన్మదినోత్సవ,డోలారోహణ కార్యక్రమం గురువారం అమ్మవారి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం9 గంటలకు గణపతి పూజ,అమ్మవారి పాదపూజ,గాయత్రి యజ్ఞం,మధ్యాహ్నం 12:30 కు అమ్మవారి డోలారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బండి శివరాం రెడ్డి,వాల్వేకర్ నికేతన్,దశరథ్,తమ్మలి సత్యనారాయణ,విఠల్ చిల్లాల్,కె శ్రీనివాస్, శ్రీనివాస్,భూపాల్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో రెచ్చిపోయిన చైన్ స్నాచర్ లు

జనగామ, జూలై 10వ్రుదయం ప్రతినిధి): జనగామ జిల్లాలో చైన్ స్నాచర్ లు గురువారం రెచ్చిపోయారు. రఘునాథపల్లి మండలంలోని నిడిగొండలో ఇంటి ముందు గడ్డి తీస్తున్న ఓ మహిళ మెడలో నుండి 2 తులాల బంగారు గొలుసు ద్విచక్రవాహనం పై వచ్చిన దుండగులు అపహరించారు. దీంతో పోలీసులకు బాధితురాలు సమాచారం అందించారు. కేసు నమోదు చేసే దర్యాప్తు చేపడుతున్నారు.

## మహిళా ఈసి మెంబర్ ఎంపిక తో జర్నలిస్టుల హర్షం

### ● ఈసీ మెంబర్ గా బత్తిని పవిత్ర సంపత్ ఏకగ్రీవం



ధర్మపురి జులై 10(వుదయం విలేకరి): జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) తృతీయ మహాసభలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో నిర్వహించి న మహాసభలో జిల్లాలోని పాత్రికేయులందరూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా ధర్మపురి పట్టణానికి చెందిన మహిళా జర్నలిస్ట్ బత్తిని పవిత్ర సంపత్ ను జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో జర్నలిస్టులు హార్షం వ్యక్తం చేశారు. ధర్మపురి నియోజకవర్గంలోనే మొట్టమొదటిసారిగా ఒక మహిళా జర్నలిస్టుకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కడం మహిళా జర్నలిస్టు లకు ఐ జే యు జర్నలిస్టు సంఘం ప్రత్యేక కోటా కేటాయించి మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని ఇది శుభ పరిణామం అని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ధర్మపురి పట్టణానికి చెందిన మహిళా జర్నలిస్టు బత్తిని పవిత్ర సంపత్ కు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కడంతో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు జె సురేందర్ కుమార్, ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మధు మహదేవ్ శర్మ అభినందించారు.

## గ్రామంలో కరెంటు పోకుండా ఉండడానికే నూతన ట్రాన్ఫార్మర్ ఏర్పాటు ప్రారంభం.

### -కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్.



ఖానాపురం జులై 10 (వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడానికే 25 kv ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుగులోతు రాజునాయక్ తండా ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేపచెట్టుతండా పరిధిలోని విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండడానికి నూతన ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేసి లైన్ ఇన్స్పెక్టర్ రాజుతో కలిసి ట్రాన్స్ఫారం ఆన్ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రమేష్, రవి, యాకూబ్, నరసింహ, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన

### -హెడ్ మాస్టర్ పి.రేవతి



గద్వాల జూలై 10 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక పాఠశాల జాంపల్లి, ధరూర్ మండలం జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. రేవతి వారి నాన్న స్వర్గీయ పరుమాల నాగరాజు జన్మదినంను పురస్కరించుకొని 32 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గణపతి, పంచాయతీ సెక్రటరీ రాజు, మాజీ ఉపసర్పంచ్ రవి, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ చేరికలు



జూలై 10 (వుదయం ప్రతినిధి) దేవరకద్ర నియోజవర్గ లో గురువారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి టిఆర్ఎస్ మాజీ తాజా ముగ్గురు సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ మండల కో ఆప్షన్ నెంబర్స్ పలువురు ఉప సర్పంచ్లు వందల మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినార మూసాపేట్ మండలం అచ్చయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిని చంద్రశేఖర్ గారు దాసరిపల్లి మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ స్ఫూర్తి తండా మాజీ సర్పంచ్ లలిత నరేష్ నాయక్ స్ఫూర్తి తాండ ఎంపీటీసీ కన్యా నాయక్ మండలం కో ఆప్షన్ నెంబర్ జమీర్ మూసాపేట మండలం పలు గ్రామాలకు చెందిన వందల మంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు

## ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారి స్థలాలను పరిశీలిస్తున్న జిల్లాపంచాయతీ అధికారి ఆశాలత.



మధిర జూలై 10 (వుదయం ప్రతినిధి) మధిర మండలం నాగవరపాడులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 14 ఇండ్లుమంజూరు కాగ మంజూరైన ఇందిరమ్మఇళ్లను వారి కున్న స్థలాలను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మండల పంచాయతీ అధికారి టివిఎల్ యన్ శాస్త్రి, గ్రామ కార్యదర్శి బిఉపేందర్ మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు గ్రామ ప్రజలు పంచాయతీ గుమస్తామోదుగు నాగరాజు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరుడి కబ్జాల పర్వం

### -గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించిన రామకృష్ణ రెడ్డి
### -ఎన్ హెచ్ పి ఎస్. గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు



గద్వాల జూలై 10 (వు దయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో ఎమ్మెల్యే అండదండలతో గట్టు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరుడు రామకృష్ణ రెడ్డి ఆక్రమించుకొని కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు ఆరోపించారు. అక్రమంగా అన్యాయంగా గ్రామపంచాయతీ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరుడు కాంప్లెక్స్ నిర్మాణం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకుని కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్న ఎమ్మెల్యే అనిచరుడు రామకృష్ణారెడ్డి పై త్వరలోనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు
-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.
-ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండ.
-ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది.
-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 10 (వుదయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చేయమని ముఖ్యమంత్రి సహాయ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందన్నారు ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం మండలానికి సంబంధించిన వివిధ హెూదాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 12 లక్షల 41 వేల రూపాయల విలువ గల 34 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధిపై సమీక్ష సమావేశం

-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల జూలై 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సమీక్ష సమావేశంలో సూచించిన అంశాలు జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష నిర్వహించారు జగిత్యాల పట్టణానికి మంజూరైన 50 కోట్లు విలీన ప్రాంతాలకు మంజూరు ఆయన 20 కోట్లు ఇన్ఫ్రాస్ట్రక్చర్ వాటర్ కు మంజరైన 32 కోట్లు అమృత్ స్కీమ్ 38 కోట్లు జనరల్ ఫండ్ 15వ ఫైనాన్స్ ఎల్ ఆర్ ఎస్ స్టాంప్ డ్యూటీ ఇతర నిధులు తో చేపట్టాల్సిన పనులపై చర్చించారుఅర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం ఇందిరమ్మ కాలనీలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కరెంట్ పోల్స్ ట్రాన్స్ ఫార్మర్ వీధి దీపాలు ఏర్పాటు అంచనాలు రూపొందించడం జరిగింది పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయంలో డ్రైనేజీ పైప్ లైన్ ల విషయం లో ముందస్తు చర్యలు తీసుకోవాలని రోడ్డు వేసిన తర్వాతా మళ్ళీ తవ్వడం వంటివి పునరావృతం కాకుండా చూడాలి ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలని వర్షా కాలం దృష్ట్యా పట్టణంలో దోమల నివారణ చర్యలు ఫ్యాగింగ్ ఆయిల్ బాల్స్ గుంతలు పూడ్చడం చేయాలన్నారు పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని తడి పొడి చెత్త సేకరణ పై అర్ పి లతో కలిసి వార్డు అధికారులు అవగాహన.కర పత్రాల పంపిణీ చేయటం చేయాలన్నారు రెవెన్యూ శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పని చేయాలని రెవెన్యూ విభాగంలో అవసరమైతే వార్డు ఆఫీసర్ లను వాడుకోవాలన్నారు వార్డు ఆఫీసర్ లు ఉండడానికి ఒక కార్యాలయం అవసరం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణంలో జరుగుతున్న వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నూతన నిర్మాణాల విషయం లో లేవుట్ చట్ట బద్ధ అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ఏఈ లు శరన్ అనిల్ రెవెన్యూ ఇంజనీర్ అధికారులు శానిటరీ విభాగం,వార్డు ఆఫీసర్ లు అర్ పి లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే భవిష్యత్తు తరాల కోసం రాజకీయం చేయాలి.

-వచ్చే ఎన్నికల కోసం కాదు.
-రాజకీయాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి.
-ఇంకుడు గుంతల ఏర్పాటు తో భూగర్భ జలాలు పెరుగుతాయి.
-ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పైసా పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి.
-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించదానికే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దావఖానాలు.
-అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తాం.
-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూలై 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 40 లక్షలతో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేసి 20 లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులు పరిశీలన చేసి 25 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో శ్రీనివాస్ డిఈ మిలింద్ ఎంపీఓ రవి బాబు మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ లు చెరుకు జాన్ గర్వంధుల గంగన్న నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం గిద్ద శంకర్ మల్లారెడ్డి నరేష్ బోనగిరి నారాయణ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి సత్తి రెడ్డి పురిపాటి రాజిరెడ్డి మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజిరెడ్డి,చంద్ర రెడ్డి ములసపు మహేష్ రంగు మహేష్ నరేష్ రాజేష్ సూర్య ప్రకాష్ సత్తెమ్మ మహిళలు యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# గౌతమ్ ఉన్నత పాఠశాల హరితహారం

కోరుట్ల జూలై 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల గౌతమ్ హై స్కూల్ (ఇ.మీ) లో హరితహార కార్యక్రమంలో భాగంగా గురువారం 10 07 25 రోజున పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది ఈ సందర్భంగా విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఎంఏ గఫార్ మాట్లాడుతూ చెట్ల పెంపకం యొక్క విశిష్టతను చెట్లు లేకపోతే జరిగే దుష్పలితాలను విద్యార్థులకు తెలుపుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మొక్కను దత్తత తీసుకోని వాటిని సంరక్షించాలని తగిన సూచనలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల



కరస్పాండెంట్ ఎంఏ గఫార్ ప్రెసిడెంట్ ఎంఏ కిజర్ జాయింట్ సెక్రటరి ఎంఏ అఫ్రోజ్ ప్రిన్సిపాల్ గోపి మారాసి క్రిస్టినా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# మాడ నర్సయ్యకు జర్నలిస్టుల పరామర్శ!



హనుమకొండ, జూలై 10(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సీనియర్ జర్నలిస్టు మాడ నర్సయ్యను పలువురు జర్నలిస్టులు పరామర్శించారు. హనుమకొండ వినాయక నగర్ లో నివాసం ఉంటున్న మాడ నర్సయ్యను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జర్నలిస్టు సిద్దోజు రాకేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్యకు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని వారు ఆకాక్షించారు.

# ఎన్ఎంసి ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.



కుత్బుల్లాపూర్, జులై 10,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ గృహకల్పలోని శ్రీ సద్గురు సాయిబాబా మందిరాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రెసిడెంట్ బుద్ధ రమణ బాబు, వైస్ ప్రెసిడెంట్ వై సత్యనారాయణ, పంగా శ్రీనివాస్ రావు, దాలి నాయుడు, ఎం ఎన్ చారి, శ్రీను, రామానాయుడు, జ్యోతి, లక్ష్మి, హైమావతి, మణెమ్మ, సరిత రెడ్డి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ కృష్ణ.



కుత్బుల్లాపూర్, జులై 10,(వుదయం ప్రతినిధి),గురు పౌర్ణమి సందర్భంగా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కిష్టాయిపల్లి గ్రామంలో వావిలాల పీఏసీఎస్ వైస్ చైర్మన్, ఆలయ ధర్మకర్త సందయ్యగారి విద్యానంద్ రావు ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన గురు పౌర్ణమి వేడుకలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి బాబు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రసేనా, నాయకులు శ్రీశైలం, మల్లేష్, చరణ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం.



మెట్ పల్లి జూలై 10 (వుదయం ప్రతినిధి) రైతులు నాట్లు వేసే ప్రస్తుత ముమ్మర దశలో పొలం బాటలో విద్యుత్ అధికారులు సిబ్బంది రైతుల పంట పొలాల్లోనే కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టారు గురువారం గుండంపల్లి గ్రామాన్ని మెట్ పల్లి ఎన్పీడీసీఎల్ డీఇ మధుసూదన్ సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో డీఇ మధుసూదన్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి రైతులు సమాచారం అందిస్తే సరిచేస్తారని కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని హితవు పలికారు ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తామని వదులుగా యుండి వేలాడే తీగల మధ్య అంతర స్తంభాలు వేస్తామని కొత్త కనెక్షన్లు సత్వరంగా జారీ చేస్తామని తెలిపారు మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని ఇళ్లల్లో బట్టలు ఆరవేసుకునేందుకు జీఐ వైరు ఉపయోగించరాదని సూచించారు జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాలను రాబోయే నెలరోజుల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో మల్లాపూర్ ఇంచార్జి ఏడీఈ మనోహర్ రాఘవపేట ఏఈ సంతోష్ రైతు నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి రాజేందర్ సిబ్బంది సురేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# పంద్రాగస్ట్ నాటికి భూ సమస్యలు పరిష్కరించాలి.

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



సూర్యాపేట జూలై 10(వుదయం) పంద్రాగస్ట్ నాటికి భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆర్డీఓ లతో, తహసీల్దార్ లతో వెబ్ ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూ భారతి సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సంబంధించి భూ భారతి చట్టంలోని సెక్షన్స్ అమలు చేసుకుంటూ అర్జీదారులకి నోటీసులను అందజేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని తదుపరి రికార్డులు పరిశీలించి క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని ఆర్డివోలు సమన్వయము చేసుకుంటూ తహసీల్దార్లచే వేగవంతంగా అర్జీలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు.తదుపరి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను గ్రామాల వారీగా సిబ్బంది ద్వారా ఆర్జిదారులకి నోటీసులు అందజేయాలని సూచించారు. నూతన రేషన్ కార్డుల కొరకు వచ్చిన ధరఖాస్తులు వేగవంతంగా క్షేత్ర స్థాయి పరిశీలిన చేయాలని తెలిపారు.ఈ వెబ్ క్స్ సమావేశంలో ఆర్డీఓ లు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఈ సెక్షన్ సూపరిటీడెంట్ సాయి గౌడ్, తహసీల్దార్ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పైసలు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు.

-అనర్హులకు కట్టబెట్టిన అధికారులు
-యాభై వేలు ఇవ్వమంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న వేల్పుల భూమక్క
-అర్హులైన వారికీ అన్యాయం



లక్షెట్టిపేట, జులై 10 (వుదయం ప్రతినిధి) : మండలంలోని బలరావ్ పేట గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని బాలరావుపేటకు చెందిన వేల్పుల భూమక్క ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ ఇష్టానుసారంగా ఇళ్ల పంపిణీ చేస్తున్నారని, అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ప్రభుత్వ జీవోను పక్కకు పెట్టి , అనర్హులను ఎంపిక చేసుకుంటూ వాళ్ళు ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వాళ్లకు, వ్యవసాయ భూములు ఉన్న వాళ్లకు, ఇళ్ళు మంజూరు చేశారని, పూరీగుడిసెలో ఉంటున్న తమకు మాత్రం ఇవ్వడం లేదని మండిపడ్డారు. గ్రూప్ 2 ఆఫీసర్లు అయినా అధికారులు కూడా సరియైన ఎంక్వయిరీ చేయకుండా స్థానిక నాయకుడు కందుల మోహన్ చెప్పిన వారికీ ఇవ్వడం చాలా దారుణం.కందుల మోహన్ రూ. యాభై వేలు ఇవ్వలేదని పూరి గుడిసెలో ఉంటున్న మాకు ఇల్లు ఇవ్వవద్దంటే అధికారులు కనీసం ఇంక్వైరీ చేయకుండా ఇల్లు ఇవ్వక పోవడం చాలా దారుణమన్నారు. సోమవారం జరిగే కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# బ్యాంకింగ్ సేవలపై మడుపల్లి హైస్కూల్ విద్యార్థులకు అవగాహన.



మధిర జూలై 10 (వుదయం ప్రతినిధి) మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మడుపల్లి శాఖ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్. గ్రామంలో దాదాపు 98 శాతంఖాతాదారులను కలిగి ఉండి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు మేనేజర్ రాంప్రసాద్ సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. సేవింగ్స్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు తదితర అంశాలను తెలియజేస్తూ విద్యార్థులకు సైతం స్కాలర్షిప్ అకౌంట్లను చాలా సులభమైన పద్ధతిలో ఇస్తున్నామంటూ కేవలం 456 రూపాయలకే జీవిత బీమా సౌకర్యాన్ని కూడా ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చినట్లువివరించారు. ఈ బీమా సౌకర్యాన్ని గురించివిద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మేనేజర్ ప్రత్యేకంగా ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు, ఇతర ఉపాధ్యాయులు,బ్యాంక్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి, ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ రాంప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం సేవలను సవివరంగా తెలియజేసినందుకుప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రత్యేకంగా అభినందించారు.

# వైభవంగా సత్య సాయి మందిరంలో గురు పూర్ణిమ వేడుకలు

-భక్తులచే సామూహిక అభిషేకాలు ప్రత్యేక అర్చనలు
-ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ



నాగర్ కర్నూల్ జూలై 10(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం పక్కన గల భగవాన్ శ్రీ సత్యసాయి భావం మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం నాడు భక్తులచే సామూహిక అభిషేకాలు అర్చనలు గురుపౌర్ణిమ వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ తెలిపారు. జన్మ రిత్యా గోచార రీత్యా గురువు బలంగా ఉన్నప్పుడే నిత్యజీవనం సవ్యంగా సాగుతుందని ఆయన అన్నారు. సాయి మందిరంలో తెల్లవారుజామున షిర్డీ సాయినాథునికి ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు బస్వాభిషేకం,పూల,ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకాలు చేసినట్లు ఆయన తెలిపారు. సాయి మందిరంలో తెల్లవారుజాము నుండి రాత్రి వరకు విడుతలవారీగా భక్తుల సందర్శన జరిగింది. ప్రధోశకాలంలో ప్రత్యేక భజనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ఎలిమే ఈశ్వరయ్య,సువర్ణ, శారద ,బాలకృష్ణ,వివిధ విభాగాల కన్వీనర్లు యువత మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అరుదైన చికిత్స.

విజయ ఆసుపత్రి లో 2.5కేజీ కనితి తొలగింపు.

కోరుట్ల జూలై 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన లక్ష్మీ 50 సంవత్సరాలు కడుపులో ఉబ్బసం విపరీతమైన నడుము నొప్పితో అనేక హాస్పిటల్ తిరిగినప్పటికీ నయం కానిది కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో గురువు అరుదైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ ద్వారా 13 సిఎం కనితి ఏర్పడింది శస్త్ర చికిత్స సర్జన్ డాక్టర్ నారాయణ (ఎమ్మెస్) డాక్టర్ ప్రియాంక (డి జి ఓ) డాక్టర్ జగదీష్ (అనస్తీసియా) లు పాల్గొని సుమారు గంటన్నర సేపు శస్త్ర చికిత్స చేసి కనితిని తొలగించారు లక్ష్మీ ఇప్పుడు ఆరోగ్యకరంగా ఉన్నారు

# విద్య, వైద్య రంగాలకు తొలి ప్రాధాన్యత

**-నేడు నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం**

**-ముగ్గురు మంత్రులు రాక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు తొలి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సందర్శించిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం కోసమే ప్రజలు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని, చాలామంది ఇందుకోసం అప్పులు చేస్తున్నారనే విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వపరంగా వైద్యం, విద్యను అందించి పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ లో నిర్మించిన మెడికల్ కళాశాల భవన సముదాయమును శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న జిల్లా ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి 230 కోట్లతో మెడికల్ కళాశాల ప్రాంగణంలోనే నూతనంగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆసుపత్రి భవన నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిని మాతా శిశు సంరక్షణ కేంద్రంగా మార్చనున్నట్లు తెలిపారు. రాబోయే పదేళ్ల పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అన్ని సౌకర్యాలతో ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ మీదుగా జాతీయ రహదారి పోతున్నందున ట్రామా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పేద ప్రజలు వివిధ రోగాలను బాగు చేయించుకునేందుకు అప్పులు చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళుతున్నారని దీనిని నివారించడమే తన ధ్యేయమన్నారు. పిల్లలకు మంచి చదువు అందించాలని ఉద్దేశంతో చాలామంది అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలకు పంపుతున్నారని దీనిని నివారించేందుకు ప్రభుత్వపరంగానే ఆధునిక సౌకర్యాలతో కళాశాలలు పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ లో 1967లో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవన సముదాయాన్ని నిర్మించేందుకు తొమ్మిది కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించే విధంగా భవన నిర్మాణం చేపడుతామని ఇప్పటికే అధికారులకు ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైతే ఇంకా అదనంగా నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. తూడుకుర్తిలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటి నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయితే 2500 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం కింద నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో అనేక పాఠశాలలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని వివరించారు. తూడుకుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో జనాభాకు అనుగుణంగా బస్తీ దవఖానాలను ప్రారంభించేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 1000 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయించి వివిధ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తొందర్లోనే ప్రజలకు వివరిస్తానని అన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన అన్ని రకాల పనులను సత్వరంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఆచార్యులు, సహాచార్యుల పోస్టులను ఇంకా భర్తీ చేయాల్సి ఉందని వైద్య కళాశాలలో రాబోయే కాలంలో కల్పించాల్సిన సౌకర్యాలపై ఒక నివేదికను మంత్రికి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు నిజాముద్దీన్, జక్క రాజ్ కుమార్ రెడ్డి, సునేంద్ర, మాజీ ఎంపీపీ పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, బాదం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలి.

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్**



జగిత్యాల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ పథకాలను ఎత్తివేసే యోచన లో ఉందని వదంతులు వస్తున్న క్రమంలో తక్షణమే విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే " ట్రస్ట్ బ్యాంకు నిధి " అనే కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారని ఈ ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు చదువుతూ రాణిస్తుంటే ప్రభుత్వం ఓర్వ లేక పోతుందని అందుకే ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే దురాలోచనతోనే పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని ఆరోపించారు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని బీసీ సంఘాలు బీసీ కుల సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసన ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం కండక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల వారి బస్సులోనే ఏకంగా కల్లు పంపిణీ






అందోల్ జులై 10,(ప్రుదయం ప్రతినిధి) ,సంగారెడ్డి జిల్లా లో అందోల్ లో గురువారం టిఎస్ఆర్టిసి సంగారెడ్డి డిపో కు చెందిన పల్లె వెలుగు బస్సులో వినదారులు ఏకంగా కళ్ళును సప్లై చేయడంతో పత్రిక సంస్థకు చెందిన ఆర్టీసీ బస్సులో యధార్థంగా జోరుగా ఇదే తంతు ఏర్పడుతుంది దీనిపైన డిఎం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదంతా అధికార తనిఖీ లేకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని ప్రజలు మహిళలు కోరారు. తమకు కుటుంబాలు రోడ్డున పడిన సరే కళ్ళు యాజమాన్యాలు మాత్రం ఫుల్ ఆందోళనలో మూడు పూలు ఆరు కాయలు లాగా వారి కార్యచరణలో ఎలాంటి మార్పులు చేయకుండా జరుగుతుంది. అధిక అధికంగా పల్లె వెలుగులో చూడడానికి పల్లె వెలుగు దాంట్లో మార్పు వినోదారులు ఏకంగా కళ్ళు పంపిణీ చేస్తున్నారు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. సంగారెడ్డి కు చెందిన టీజీ 15 %ఓ% 0043 పల్లె వెలుగులో ఏదో స్థానంగా కళ్ళు పంపిణీ జరుగుతుంది. ఇప్పటికైనా స్థానిక డిఎం సంగారెడ్డికి చెందిన డిపోకు భజన అతి త్వరగా తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు . పల్లెలకు ఉచిత ప్రమాణం అన్నట్టే ఇతర గ్రామాల నుండి కల్లును పెద్దవిధిగా తెచ్చుకొని వారి పెత్తనం చెలాయించుకుంటున్నారు.: టిఎస్ఆర్టిసి చెందిన పల్లె వెలుగు బస్సులో వినదారులు ఏకంగా కళ్ళును సప్లై చేయడంతో పత్రిక సంస్థకు చెందిన ఆర్టీసీ బస్సులో యధార్థంగా జోరుగా ఇదే తంతు ఏర్పడుతుంది దీనిపైన డిఎం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది చూడడానికి పల్లె వెలుగు దాంట్లో మార్పు వినోదారులు ఏకంగా కళ్ళు పంపిణీ చేస్తున్నారు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము సంగారెడ్డి కు చెందిన టీజీ 15 %ఓ% 0043 పల్లె వెలుగులో ఏదో స్థానంగా కళ్ళు పంపిణీ జరుగుతుంది. ఇప్పటికైనా స్థానిక డిఎం సంగారెడ్డికి చెందిన డిపోకు భజన అతి త్వరగా తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు . పల్లెలకు ఉచిత ప్రమాణం అన్నట్టే ఇతర గ్రామాల నుండి కల్లును పెద్దవిధిగా తెచ్చుకొని వారి పెత్తనం చెలాయించుకుంటున్నారు. టిఎస్ఆర్టిసి చెందిన పల్లె వెలుగు బస్సులో వినదారులు ఏకంగా కళ్ళును సప్లై చేయడంతో పత్రిక సంస్థకు చెందిన ఆర్టీసీ బస్సులో యధార్థంగా జోరుగా ఇదే తంతు ఏర్పడుతుంది దీనిపైన డిఎం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది చూడడానికి పల్లె వెలుగు దాంట్లో మార్పు వినోదారులు ఏకంగా కళ్ళు పంపిణీ చేస్తున్నారు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము సంగారెడ్డి కు చెందిన టీజీ 15 %ఓ% 0043 పల్లె వెలుగులో ఏదో స్థానంగా కళ్ళు పంపిణీ జరుగుతుంది. ఇప్పటికైనా స్థానిక డిఎం సంగారెడ్డికి చెందిన డిపోకు భజన అతి త్వరగా తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు . పల్లెలకు ఉచిత ప్రమాణం అన్నట్టే ఇతర గ్రామాల నుండి కల్లును పెద్దవిధిగా తెచ్చుకొని వారి పెత్తనం చెలాయించుకుంటున్నారు. మహిళలు పురుషులు

# భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ప్రారంభం



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మండలంలోని ముత్యంపేటలో భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు ఈసందర్భంగా ముత్యంపేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆర్ఎస్ ప్రవీణ్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పూలమాలలు వేశారు అనంతరం మల్లాపూర్ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి క్రేను సహాయంతో భారీ గజమాలను వేసి ఆహ్వానించారు అనంతరం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈకార్యక్రమాల్లో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత తొ పాటు కోరుట్ల నియోజకవర్గంలోని పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కళాబృందాలచే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్లాస్టిక్ పైన అవగాహన కార్యక్రమం.

**-ఒక మార్పు అభివృద్ధికి మలుపు.**



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త పొడి చెత్త హానికారమైన చెత్త గురించి ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం జరిగిందని ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరారు రోడ్లమీద కానీ మురికి కాలువలో గాని ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యకి గురవుతారు కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదు పారేసిన తో జరిమానా విధించబడునని ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అలాగే కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆర్పి లు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర దేవాలయంలో గరుడసేవ.



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా గరుడ సేవా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి దాతలుగా విజేత హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ వెంకట్రెడ్డి ఎల్లారెడ్డి డాక్టర్ కంకణాల సతీష్ రెడ్డి గారు వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీకాంత్ కటకం దివాకర్ కోడికి రాములు చిలువేరు విజయ్ కోట గంగాధర్ చిట్యాల పద్మ ఆలయ ఈఓ ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆండల్ గోస్ట్ బృందం సభ్యులు వెంకటేశ్వర భద్ర మండల సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల నివారణ

**-వినియోగదారుల ప్రాణాల పరిరక్షణే లక్ష్యం.**

**-జగిత్యాల విద్యుత్ శాఖ డిఇ టెక్నికల్ సేఫ్టీ అధికారి గంగారాం.**

మేడిపల్లి జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) జిల్లాలో పొలం బాట పట్టిన కర్షకులకు విద్యుత్ ప్రమాదాల నివారణ పై జగిత్యాల డిఇ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం అవగాహన కల్పించారు గురువారం జిల్లాలోని బీమారం మండలం లో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు డిఇ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ వినియోగదారుల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలనే సంకల్పంతో పొలం బాట పట్టిన రైతులతో పాటుగా తాము అదే బాట ఎంచుకున్నామని స్పష్టం చేశారు డిఇ మన్నెగూడెం విద్యుత్ అధికారులు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు మోటార్లకు ఫైబర్ స్టార్టర్ బాక్సులు కెపాసిటర్లను పెట్టుకోవాలని సూచించారు తద్వారా విద్యుత్ ఆదా కావడంతో పాటు మోటార్ ఎక్కువ కాలం వస్తుందని వివరించారు కెపాసిటర్ పెట్టి ప్రాక్టికల్ గా చూపించారు విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు



డిఇ వెంట మన్నెగూడెం ఏఇ అశోక్ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ విద్యుత్ సిబ్బంది గ్రామ పెద్దలు రఘు మనోజ్ రైతులు వినియోగదారులు పాల్గొన్నారు

# బాచుపల్లి లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.



కుత్బుల్లాపూర్, జులై 10,(ప్రుదయం ప్రతినిధి),గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని బాచుపల్లి కె అర్ సి అర్ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగాపాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోలన్ వెంకట్ రెడ్డి, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల యువమోర్చా అధ్యక్షులుగా శివ నియామకం



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షునిగా చింతకుంట గ్రామానికి చెందిన ఆరే శివను నియమించినట్లు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి గురువారం తెలిపారు తన నియామకానికి సహకారాన్ని అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ వెంకటేశ్వరరావు కోడిపెల్లి గోపాల్ రెడ్డి వినోద్ రెడ్డి బండ అంజయ్య గాంధారి శ్రీనివాస్ సత్యనారాయణలకు శివ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేధానికి కృషి చేస్తానని స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేస్తానని శివ తెలిపారు

# ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు.

**-కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలను నిర్వహించారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన సంఘ భవనాన్నీ సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 10 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శాలివాహన సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు సంఘ భవనాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు తమ సంఘానికి సంబంధించిన భూమిలో డంపింగ్ యార్డ్ ఉందని దాన్ని తొలగించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు కోరగా వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగరావు ఆర్ డి ఓ తో మాట్లాడి డంపింగ్ యార్డును తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించిన జువ్వాడి నర్సింగరావు కు శాలివాహన సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు శాలివాహన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్




# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై అమెరికా రివెంజ్..



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్. నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది. బ్రెజిల్‌పై విధించిన 50 శాతం సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కుంటామంటోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గుచేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది.




# స్పేస్ ఏజెన్సీ నుంచి స్టార్‌లింక్‌కు గ్రీన్ సిగ్నల్

ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌కు కేంద్రం నుంచి కీలక అనుమతులు లభించాయి. భారత్‌లో కమర్షియల్‌గా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులను ఇండియన నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్ (ఇన్–స్పేస్) మంజూరు చేసిందని తెలుస్తోంది. దీంతో 2022 నుంచి కమర్షియల్ లైసెన్స్ పొందేందుకు ఎదురుచూస్తున్న ఈ అమెరికన్ సంస్థకు భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు ప్రారంభించేందుకు మార్గం సుగమం అయ్యింది. టెలికాం శాఖ విభాగం నుంచి గత నెలలోనే స్టార్‌లింక్ అనుమతులు పొందింది. స్టార్‌లింక్‌తో పాటు వన్‌వెబ్, రిలయన్స్ జియోకు ఇప్పటికే ఈ తరహా అనుమతులు లభించాయి. ఇంకా ప్రభుత్వం నుంచి స్పెక్ట్రమ్ పొందడం, బేస్ స్టేషన్ల ఏర్పాటుకు మౌలిక వసతులు సమకూర్చుకోవడంతో పాటు తమ సేవలు సెక్యూరిటీ ప్రోటోకాల్‌కు లోబడి ఉన్నాయని నిరూపించేందుకు ట్రయల్స్ నిర్వహించాల్సి ఉంటుందని తెలుస్తోంది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు భారత్‌లో అనుమతి ఇచ్చిన వేళ ఆ సంస్థ చార్జీల పట్ల పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే స్టార్‌లింక్ చార్జీలు తడిసిమోపెడు కానున్నాయని తెలుస్తోంది. ఇటీవలే ఆ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇందుకోసం డేటా రిసీవర్‌కు సంబంధించిన హార్డ్‌వేర్ ధరను రూ.33,000 నిర్ణయించింది. నెలవారీ ప్లాన్ ప్రారంభ ధరల రూ.3,000గా ఉంది. అదే ధరలను భారత్‌లోనూ వసూలు చేయవచ్చని జాతీయ మీడియాల్లో రిపోర్టులు వస్తోన్నాయి. ప్రస్తుతం దేశంలో బీఎస్ఎన్ఎల్, జియో, భారతీ ఎయిర్‌టెల్ అందిస్తున్న బ్రాడ్‌బాండ్ ధరలతో పోల్చితే స్టార్ లింక్ ధర చాలా భారంగా ఉండనుంది. స్టార్ లింక్ శాటిలైట్ సేవలతో భారత రక్షణకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు అధిక చార్జీలు ప్రజల ఆదాయాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# ఈ బ్యాంకుల్లో మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేదు.




ఈ రోజులలో ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్ ఉంటుంది. కానీ అకౌంట్ ఉన్నప్పటికీ ఓ సమస్య ఉంది. అదే మినిమమ్ బ్యాలెన్స్. అకౌంట్లో ఎప్పుడు కూడా కనీస మొత్తం ఉంచాల్సిందే. లేకుండా భారీ పెనాల్టీ ఛార్జీలు చెల్లించక తప్పదు. ఈ నిబంధన వల్ల చాలా మందికి సమస్యగా మారింది. బ్యాంకులు విధిస్తున్న ఈ నిమిమమ్ బ్యాలెన్స్ నిబంధనల వల్ల మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందిగా మారిపోయింది. చిన్నపాటి పనులు చేసుకుంటూ జీవనం వెళ్లదీస్తున్న వారికి ఇదో సమస్యగా మారిపోయింది. కానీ ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల కారణంగా సామాన్యులకు ఉపశమనం కలుగుతోంది. 1. బ్యాంక్ ఆఫ్ బరోడా: ఈ బ్యాంకు ఈ నెల అంటే జూలై 1 ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదు. సేవింగ్స్ అకౌంట్లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ ఎలాంటి ఛార్జీలు ఉండవని బ్యాంకు స్పష్టం చేసింది. అన్ని పొదుపు ఖాతాలపై కనీస బ్యాలెన్స్ షరతులను ఎత్తివేసింది. అంటే అన్ని సేవింగ్ ఖాతాలపై విధించే ఛార్జీని బ్యాంక్ ఆఫ్ బరోడా రద్దు చేసింది. కానీ ప్రీమియం సేవింగ్ ఖాతా స్కీమ్‌లపై మాత్రం ఈ ఛార్జీని రద్దు చేయలేదు. 2. కెనరా బ్యాంక్: ఈ బ్యాంకు కూడా అంతే ఈ ఏడాది మే నెల నుంచి అన్ని పొదుపు ఖాతాలపై కనీస బ్యాలెన్స్ నిబంధన ఎత్తివేసింది. వీటిలో శాలరీ అకౌంట్లు, ఎన్‌ఆర్‌ఐ అకౌంట్లు కూడా ఉన్నాయి. 3. ఇండియన్ బ్యాంక్: ఇక ఇండియన్ బ్యాంక్ కూడా అదే బాటలో నడుస్తోంది. ఇందులో సేవింగ్స్ అకౌంట్ ఉన్న వారికి ఉపశమనం కలిగించింది. మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలు ఎత్తివేసింది. అంటే అకౌంట్లో జీరో బ్యాలెన్స్ ఉన్నా ఎలాంటి ఛార్జీలు వేయదు. ఈ నిబంధనల జూలై 7 నుంచి అన్ని రకాల సేవింగ్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్ ఛార్జీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. 4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఇక అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన ఎస్‌బీఐ కూడా 2020 నుంచి మినిమమ్ బ్యాలెన్స్ రూల్స్‌ను ఎత్తివేసింది. పొదుపు ఖాతాలో కనీస బ్యాలెన్స్ లేనప్పటికీ ఎలాంటి ఛార్జీలు వేయదు. దీంతో లక్షలాది మందికి ఉపశమనం కలిగించే విషయమనే చెప్పాలి. అంటే, ఇప్పుడు సేవింగ్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ లేకపోయినా బ్యాంకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయదు. 5. పంజాబ్ నేషనల్ బ్యాంక్: ఈ బ్యాంకులో అన్ని రకాల సేవింగ్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్‌పై విధించే నిబంధనను ఎత్తివేసింది. ఈ బ్యాంకు ఖాతాలో జీరో బ్యాలెన్స్ ఉన్నా ఎలాంటి ఛార్జీలు విధించదు. 6. బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఈ బ్యాంకు కూడా కనీస బ్యాంకు నియమాన్ని ఎత్తివేసింది. సేవింగ్ ఖాతాలకు కస్టమర్ల నుంచి ఎటువంటి ఛార్జీలు వసూలు చేయకూడదని బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా నిర్ణయించింది. దీని ప్రకారం మారుతున్న మార్కెట్ పరిస్థితులు, ఆర్థిక సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఇంధనం వేసుకుంటున్నారా?



ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్–డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్–డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్–డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్–డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్–డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్–డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్–డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్ నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి. పెట్రోల్లో ఏం కలుపుతారు?: సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇది కాకుండా కిరోసిన్ నూనెను కూడా పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ద్రావకాలు, పారిశ్రామిక ఆల్కహాల్ కూడా పెట్రోల్‌లో కలుపుతారు. ఇవన్నీ పెట్రోల్‌లో కలుపుతారు. మీరు మీ కారులో ఈ రకమైన పెట్రోల్ నింపితే అది ఇంజిన్‌పై చెడు ప్రభావాన్ని చూపుతుంది. దాని పనితీరు కూడా క్షీణిస్తుంది. అలాగే పెట్రోల్ బంకుల్లో ఇంధన తక్కువ వస్తుంటుంది.




# వేదాంత ఓ పేక మేడ భరించలేని స్థాయికి అప్పుల భారం..

రెండున్నరేళ్ల క్రితం అమెరికన్ షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్‌బర్గ్.. అదానీ గ్రూప్‌పై అకౌంటింగ్ అక్రమాల ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో అమెరికన్ షార్ట్ సెల్లర్ వైస్రాయ్ రీసెర్చ్.. ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్త అనిల్ అగర్వాల్‌కు చెందిన వేదాంత గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని ఓ నివేదిక విడుదల చేసింది. వేదాంత గ్రూప్ భరించలేని అప్పులు, నిధుల దోపి డీ, అకౌంటింగ్ అవకతవకల పునాదులపై నిర్మించిన ఓ పేక మేడ అని, ఎప్పుడైనా కూలవచ్చని వైస్రాయ్ రీసెర్చ్ అంటోంది. ఆర్థికంగా నిలకడ తప్పిన, వ్యాపార కార్యకలాపాల్లోనూ రాజీపడిన ఈ గ్రూప్‌తో రుణదాతలకు గండమేనని పేర్కొంది. గ్రూప్ కార్యకలాపాలు పోంజీ స్కీమ్‌ను తలపిస్తున్నాయంది. బ్రిటన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్రూప్ హెూల్డింగ్ కంపెనీ వేదాంత రిసోర్సెసను (వీఆర్ఎల్) సొంత కార్యకలాపాల్లేని ఓ పరాన్న జీవిగా అభివర్ణించింది. అప్పులు తిరిగి చెల్లించేందుకు ఈ కంపెనీ భారత అనుబంధ విభాగమైన వేదాంత లిమిటెడ్ నిధులను క్రమంగా పీల్చి పిప్పి చేస్తోందంటూ బుధవారం విడుదల చేసిన 85 పేజీల నివేదికలో వైస్రాయ్ రీసెర్చ్ ఆరోపించింది. గత 4 ఆర్థిక సంవత్సరాల్లో వేదాంత లిమిటెడ్ రూ.75,800 కోట్ల డివిడెండ్ చెల్లించగా.. గ్రూప్‌నకు చెందిన మరో కంపెనీ హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ (హెచ్‌జెడ్ఎల్) రూ.57,300 కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. కాగా, వేదాంత లిమిటెడ్ జరిపిన డివిడెండ్ చెల్లింపుల్లో ఈక్విటీ వాటాకు అనుగుణంగా 56.38 శాతం నిధులు మాతృసంస్థ వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్‌కు (వీఆర్ఎల్) లభించాయి. హెచ్‌జెడ్ఎల్ డివిడెండ్ చెల్లింపుల్లోనూ 61.62 శాతం వీఆర్ఎల్‌కే దక్కాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## గుజరాత్ యూనివర్సిటీలో కలకలం

వదోదరా: వదోదరలోని మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయంలోని ఎస్‌డీ హాల్ హాస్టల్ లో 100 మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం రాత్రి సమయంలో హాస్టల్‌లో డిన్నర్ చేసిన తర్వాత వారంతా ఇబ్బందికి గురయ్యారు. భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత విద్యార్థులు విరేచనాలు, వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారు. మెస్‌లో భోజనం చేసిన సుమారు 350 మంది విద్యార్థుల్లో 100 మందికిపైగా విద్యార్థుల్లో ఫుడ్ ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించాయి. హాస్టల్ యాజమాన్యం వెంటనే విద్యార్థులను చికిత్స నిమిత్తం గోత్రి, సాయాజీ ఆస్పత్రులకు తరలించారు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు వైద్యులు తెలిపారు. కలుషితమైన ఆహారం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు అనుమానిస్తున్నారు. అయితే, అదృష్టవశాత్తూ విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో వర్సిటీ హాస్టల్‌లో ఆహార భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు వర్సిటీకి చేరుకొని హాస్టల్ మెస్‌నుంచి శాంపిల్స్ కలెక్ట్ చేసుకున్నారు.

మరోవైపు హాస్టల్ మెస్‌లో అందించే ఆహారం నాణ్యత విషయంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ నాణ్యత విషయంలో గతంలో చాలాసార్లు హాస్టల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇలా నాసిరకం ఆహారం తింటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజా ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూల్‌లో విద్యార్థినులకు గుప్తపరీక్షలు



షాహాపూర్: మహారాష్ట్రలో అత్యంత అమానవీయ ఘటన జరిగింది. షాహాపూర్ జిల్లాలోని ఆర్‌ఎస్ దామని స్కూల్‌లో ఐదు నుంచి పది సంవత్సరాల వయస్సు ఉన్న బాలికల బట్టలు విప్పించి రుతుస్రావ పరీక్షలు నిర్వహించారు. బాత్‌రూంలలో రక్తపు మరకలు ఉండటంతో ఈ చర్యకు పాల్పడ్డారు. ఈ విధంగా పిల్లలకు గుప్త పరీక్షలు నిర్వహించడంపై తల్లిదండ్రులు , సామాజిక వేత్తలు నిరసన తెలిపారు. యుక్తవయస్సు పిల్లలను ఎంచుకుని ఈ విధంగా శల్యపరీక్షకు దిగారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. తమ పిల్లలను బట్టలు తీయించి మరీ పరీక్షించారని , ఇది దారుణం అని తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. రుతుక్రమం గురించి ఈ ఈడు పిల్లలకు సరైన అవగావహన కల్పించాల్సింది. పోయి ఈ విధంగా అమానుషంగా వ్యవహరించడం తమకు బాధాకర విషయం అయిందని బాలిక తల్లి ఒక్కరు వాపోయారు. ఈ స్కూల్ ప్రిన్సిపాల్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లల పట్ల జరిగిన జుగుప్సాకర చర్య గురించి తెలియగానే తల్లిదండ్రులు మరుసటి రోజు స్కూలుకు తరలివచ్చారు. స్కూల్ సిబ్బందిని నిలదీశారు. వీరు ఇందుకు సమాధానంగా బాత్‌రూంల్లో నెత్తుటి మరకల విషయం చెప్పారని , ఇది సహజమే అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ జరిగిన ఘటనపై పలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చేస్తామని విద్యాశాఖ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో భూకంపం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ మరోసారి భూకంపానికి వణికిపోయింది. గురువారం ఉదయం 9.04 గంటల సమయంలో ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలతోపాటు హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భూమి స్వల్పంగా కంపించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.4గా నమోదైంది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌గా గుర్తించబడింది. ఇది భూమి అంతర్భాగంలో సుమారు 10 కిలోమీటర్ల లోతులో చోటు చేసుకున్న ప్రకంపన అని అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. భవనాల్లో ఉన్న వారు బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా ఢిల్లీ, నోయిడా, గజియాబాద్, గురుగ్రామ్ ప్రాంతాల్లో ప్రజలు భయంతో భవనాల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి వచ్చారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగులు తక్షణమే ఆఫీసులను ఖాళీ చేశారు. కొన్ని స్కూళ్లలో విద్యార్థులను భద్రతా దృష్టితో బయటకు తరలించారు. భూకంపం కారణంగా ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. అయితే భవిష్యత్తులో మరింత ప్రకంపనలు రావచ్చనే భయంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

భూకంప తీవ్రత తక్కువగా ఉన్నా, అది జనాభా దట్టంగా ఉన్న ప్రాంతంలో సంభవించడంతో భయం పెరిగింది. ప్రస్తుతానికి పరిస్థితి సాధారణంగా ఉందని, భూకంప తీవ్రతపై ఇంకా గమనిస్తున్నామని అధికారులు తెలిపారు.

## మాందానీ గెలిస్తే న్యూయార్క్‌ను మేమే పాలిస్తాం




ఈ ఏడాది నవంబరులో న్యూయార్క్ మేయర్ పదవికి జరిగే ఎన్నికలలో డెమొక్రటిక్–సోషలిస్ట్ అభ్యర్థి జోహ్రాన్ మాందానీ విజయం సాధిస్తే ఆ నగర పాలనను ఫెడరల్ ప్రభుత్వం తన చేతిలోకి తీసుకుంటుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాటకీయ హెచ్చరికలు జారీ చేశారు. న్యూయార్క్ సిటీలో, వాషింగ్టన్ డీసీలో స్థానిక నాయకత్వాలు తన ప్రభుత్వ అజెండాకు కట్టుబడి ఉండని పక్షంలో వాటిని ఫెడరల్ ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకుంటుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఈ రెండు నగరాలూ డెమొక్రాట్ల అధీనంలో ఉన్నాయి. శ్వేతసౌధంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ట్రంప్ ప్రసంగిస్తూ న్యూయార్క్ మేయర్‌గా మాందానీ గెలిస్తే ఆ నగరాన్ని అధ్యక్ష భవనం తన నియంత్రణలోకి తీసుకుంటుందని స్పష్టం చేశారు. వాషింగ్టన్ డీసీ పాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకునేందుకు కూడా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. అక్కడ నేరాలు పెరిగిపోయాయని, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. 'న్యూయార్క్ నగరాన్ని పాలించేందుకు ఓ కమ్యూనిస్టు ఎన్నికైతే అది ఎన్నటికీ ఒకేలా ఉండబోదు' అని మాందానీని ఉద్దేశిస్తూ ట్రంప్ చెప్పారు. అవసరమైనప్పుడు ఆయా ప్రదేశాలను పరిపాలించడానికి శ్వేతసౌధంలో తమకు కావాల్సినంత బలముందని వ్యాఖ్యానించారు. 'న్యూయార్క్ కోసం మేము ఏదైనా చేస్తాం. ఇంతకంటే ఏమీ చెప్పలేను. కానీ న్యూయార్క్‌ను మరోసారి గొప్ప నగరంగా మారుస్తాం. అలాగే దేశాన్ని కూడా' అని చెప్పుకొచ్చారు.

న్యూయార్క్ నగరం సక్రమంగా నడుస్తుందని, దానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని అంటూ తాను న్యూయార్క్‌ను ప్రేమిస్తున్నానని తెలిపారు. 'మేము న్యూయార్క్‌ను సరిదిద్దబోతున్నాం. జరగబోయేది అదే. బహుశా మనం వాషింగ్టన్ నుంచే ఆ పని మొదలు పెట్టాలి' అని అన్నారు. న్యూయార్క్ మేయర్ పదవికి జరగబోతున్న ఎన్నికలలో ప్రత్యర్థులైన ప్రస్తుత మేయర్ ఎరిక్ ఆడమ్స్, మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమో కంటే మాందానీ ముందంజలో ఉన్నారు. దీంతో మాందానీపై ట్రంప్ పదే పదే దాడి చేస్తున్నారు. ఆయన 'ఒక విపత్తు' అంటూ ఆరోపించారు. ఆయన డెమొక్రాట్ల నామినేషన్ పొందారని, వారు ఏ వైపు వెళుతున్నారో ఇది సూచిస్తోందని విమర్శించారు.

## బ్రెజిల్‌తో భారత్ మూడు కీలక ఒప్పందాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ దక్షిణ అమెరికా దేశమైన బ్రెజిల్‌ను సందర్శించారు. మోదీ ఈ సందర్శన సందర్భంగా బ్రెజిల్– భారత్ మధ్య అంతర్జాతీయ పర్యటనలు, అంతర్జాతీయ సహకారంతో సంబంధం ఉన్న నేర రంగానికి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అంతేకాకుండా ఇతర అనేక రంగాలలో కూడా బ్రెజిల్– భారత్ ఒప్పందాలపై సంతకాలు చేశాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ రెండు దేశాల మధ్య సంతకం చేయబడిన ఒప్పందాల వివరాలను వెల్లడించింది.



విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పి. కుమారన్ తెలిపిన వివరాల ప్రకారం.. మోదీ బ్రెజిల్ అధికారిక సందర్శన సందర్భంగా రెండు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనం (రిన్యూవబుల్ ఎనర్జీ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాలలో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం.. రెండు దేశాలు ఈ రంగాలలో పెద్ద ఎత్తున డిజిటల్ సొల్యూషన్‌లను ఒకరితో ఒకరు పంచుకుంటాయి. దీనివల్ల రెండు దేశాల మధ్య సాంకేతికత ఏకీకరణ జరుగుతుంది. ఫలితంగా బ్రెజిల్–భారత్‌కు ఆర్థిక లాభాలు చేకూరుతాయి. భారత్ పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాలలో చాలా బలంగా ఉంది. కాబట్టి ఈ ఒప్పందం భారత కంపెనీలకు బ్రెజిల్ మార్కెట్ నుండి యూరప్ వరకు సులభంగా విస్తరించే అవకాశం కల్పిస్తుందని చెప్పవచ్చు. అంతర్జాతీయ, అంతర్జాతీయ సంబంధిత నేరాల నిరోధానికి సంబంధించి కూడా బ్రెజిల్– భారత్ ఒప్పందాలపై సంతకాలు చేశాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కుమారన్ మాట్లాడుతూ.. జమ్మూ–కశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడులను ఖండించినందుకు ప్రధానమంత్రి మోదీ బ్రెజిల్ అధ్యక్షుడు లూలాకు కృతజ్ఞతలు తెలిపారని చెప్పారు. అలాగే, భారత్ ఉగ్రవాదంతో పోరాడేందుకు అన్ని రకాలుగా కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లూలా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో తమ మద్దతును వ్యక్తం చేశారు.

## బ్రిక్స్‌లో ఉంటే భారత్ పైనా అదనపు సుంకం

బ్రిక్స్‌లో కొనసాగిన పక్షంలో భారత్ పైన కూడా పది శాతం అదనపు సుంకం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. బ్రిక్స్‌ను స్థాపించిన ఐదు దేశాలలో భారత్ కూడా ఒకటి. ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సు అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అమెరికా ఏకపక్షంగా సుంకాలు విధిస్తోందని, సుంకేతర చర్యలు చేపడుతోందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ 'బ్రిక్స్‌లో ఉంటే భారత్‌పై 10 శాతం అదనపు సుంకాన్ని విధిస్తాం. ఎందుకంటే మమ్మల్ని దెబ్బతీయడానికే బ్రిక్స్ ఏర్పడింది. మా డాలరు విలువను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. దానిని ప్రామాణికంగా తీసుకోకూడదని అంటోంది. వారు అలా చేయదలచుకుంటే ఓకే. నాకూ ఆట ఆడడం వచ్చు. బ్రిక్స్‌లో ఎవరు ఉన్నప్పటికీ అదనంగా పది శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది. భారత్ విషయంలోనూ అంతే. ఎలాంటి మినహాయింపులు ఉండవు' అని స్పష్టం చేశారు. భారత్ గురించి, బ్రిక్స్ విడుదల చేసిన ప్రకటన గురించి విలేకరులు ప్రశ్నించగా డాలరును సవాలు చేయాలని అనుకునే దేశాలు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని బెదిరించారు. అయితే అందుకు వారు సిద్ధపడతారని తాను అనుకోవడం లేదని చెప్పారు. 'నేను సంవత్సరం క్రితమే చెప్పాను. బ్రిక్స్ ముక్కలైపోయింది. అయితే ఇంకా కొందరు దానిని పట్టుకొని వేలాడుతున్నారు.

నా ఉద్దేశంలో బ్రిక్స్ వల్ల పెద్ద ముప్పేమీ ఉండదు. అయితే వారు డాలరును నాశనం చేయాలని, తద్వారా దానిని ఏ దేశమూ ప్రామాణిక ంగా తీసుకోకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు. కాగా వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికా మధ్య జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకుంటున్న తరుణంలో ట్రంప్ ఈ బాంబు పేల్చారు.

## అక్కడ రివర్స్‌లో నీటి ప్రవాహం..

ఛత్తీస్‌గఢ్ : సాధారణంగా నీరు ఎగువ నుంచి పల్లానికి ప్రవహించడం మనం చూస్తేనే ఉంటాం. ఈ భూమి మీద ఎక్కడైనా ఇలాంటి దృశ్యమే కనిపిస్తుంది. అయితే చత్తీస్‌ఘడ్‌లోని మైన్‌పట్ ప్రాంతంలో మాత్రం అంతా రివర్స్ ఉంటుంది. అంటే దిగువ నుంచి ఎగువకు నీరు ప్రవహిస్తుంది. అక్కడి ఈ వింత ప్రదేశానికి 'ఉల్టాపానీ' అనే పేరుంది. చత్తీస్‌ఘడ్ పర్యటనలో ఉన్న మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కంట ఈ దృశ్యం పడింది. ఈ దృశ్యాన్ని చూసి ఆయన అమిత ఆశ్చర్యానికి గురయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఎక్స్ ఖాతాలో పోస్టుపెట్టారు కూడా. 'నిజంగా, మన ఛత్తీస్‌గఢ్ అద్భుతం! ఇక్కడి నీరు కింది నుంచి పైకి వ్యతిరేక దిశలో ప్రవహిస్తుంది. నా జీవితంలో ఇలాంటి అనుభవం ఎదురుకావడం తొలిసారి. దీనిని మైన్‌పట్‌లో గమనించాను. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఏమైనప్పటికీ.. ఈ రహస్యం ఎంతో ఆసక్తికరంగా ఉంది' అని అందులో పేర్కొన్నారు. నీరు కింది నుంచి పైకి ప్రవహించడం తొలిసారి చూస్తున్నానని, ఇది నిజంగా ప్రకృతి అద్భుతమని అన్నారు. అంతేకాదు చిరునవ్వులు చిందిస్తూ కాగితం పడవ చేసి నీళ్లలో వదిలగా.. అది కూడా వ్యతిరేక దిశలో కింది నుంచి పైకి వెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 12 మంది నక్సల్స్ లొంగుబాటు

దంతేవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో బుధవారం మొత్తం 12 మంది నక్సలైట్లు అధికారుల ఎదుట లొంగిపొయ్యారు. వీరిలో తొమ్మండుగురిపై కలిపి రూ 28.50 లక్షల నజరానా ప్రకటితం అయి ఉంది. నక్సల్స్ ప్రాబల్య ఈ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన లాన్ వర్రట్టు అంటే మీ గ్రామానికి, మీ ఇళ్లకు మీరు చేరండి అనే చైతన్య ఉద్యమంలో భాగంగా వీరు సరెండర్ అయ్యారు. వీరి సరెండర్ విషయాన్ని దంతేవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్ విలేకరులకు తెలిపారు. 2020 జూన్‌లో తలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 1005 మంది నక్సల్స్ సరెండర్ అయ్యారు. వీరిలో 249 మందిపై రివార్డులు ఉన్నాయి. క్రమేపీ నక్సలైట్లు తమ పంథా వీడి జనం బాట పట్టడం సంతోషకర పరిణామం అని ఎస్‌పి తెలిపారు. సరెండర్ అయిన వారి సంఖ్య ఇప్పుడు వేయి దాటడటం ప్రభుత్వం చేపట్టిన దూరదృష్టితో కూడిన కార్యాచరణ పథకాల ఫలితం అని వివరించారు. భద్రతా బలగాల నిరంతర చర్య, స్థానిక తెగల సహకారంతోనే ఇప్పటి పరిణామం సాధ్యం అయిందని తెలిపారు. ఇంతకాలం యువత మావోయిస్టు శుష్క సిద్ధాంతాలకు లొంగిపోయి అడవిదారిపట్టింది. ఇప్పుడు వీరు తిరిగి జనజీవన స్రవంతి లోకి రావడం, తమ ఇళ్లకు, తమ బతుకు పంథాకు చేరడం కీలక పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ పోలీసు అధికారులు, సిపిఆర్‌ఎఫ్ వర్గాల ఎదుట ఇద్దరు మహిళలు సహా 12 మంది సరెండర్ అయినట్లు చెప్పారు. దట్టమైన అడవులు, మావోయిస్టు నాయకత్వంలో చెలరేగుతున్న విభేదాల క్రమంలో నక్సల్స్ లొంగుబాటు , ప్రత్యేకించి యువతరం ఎక్కువగా లొంగిపోతోందని తెలిపారు. పైగా ప్రభుత్వం చేపడుతున్న పలు పునరావాస పథకాలు , ఊళ్లకు తరలండి కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయ్యి ఈ లొంగుబాటలు సాగుతున్నాయని తెలిపారు.

ఇప్పుడు సరెండర్ అయిన వారిలో బుర్సు పుణేం (52), అమిత్ అలియాస్ హింగా బర్సా కూడా ఉన్నారు. వీరు గడ్చిరోలి డివిజన్ మావోయిస్టుల ఒకే దళంలో వీరు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వీరిని పట్టిస్తే రూ 8 లక్షలు చొప్పున ఇస్తామని అధికారులు ప్రకటించారు.

## జనాభా పెరుగుదల- ఇతర వనరుల సంగతేమిటి?

1987లో ఈ రోజున ప్రపంచ జనాభా తొలిసారిగా 5 బిలియన్ల మైలురాయిని అధిగమించింది. అదే తరుణంలో ఐక్యరాజ్య సమితి 1989లో జూలై 11ను 'ప్రపంచ జనాభా దినోత్సవం'గా ప్రకటించింది. జనాభా పెరుగుదలతో ముడిపడి ఉన్న వనరుల కొరత, వాతావరణ మార్పులు, ఆహార సురక్ష, పౌష్టికాహారం లభ్యత వంటి విషయాలపై అంతర్జాతీయంగా అవగాహన పెంపొందించాలన్నదే దీని ఉద్దేశ్యం. భారతదేశం ఈ దినాన్ని విశేషంగా పాటిస్తూ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రచార కార్యక్రమాలు, చైతన్య సదస్సులు, యువతలో అవగాహన పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. జూలై 11 అనే ఒక నిర్దిష్ట తేదీ, కాలగమనంలో మానవాళికి, ముఖ్యంగా భారతదేశానికి కూడా మర్మమైన సందేశాలను అందించే ఘట్టంగా నిలిచింది. ఈ తేదీ ప్రపంచ చరిత్రలో సాంకేతిక విజ్ఞానం, సామాజిక సంధుల, రాజకీయ ప్రకంపనల, మానవ విలువల కలయికగా పరిణతమైందని చెప్పవచ్చు. జూలై 11 భారతదేశంలో ఎన్నో కీలక సంఘటనలకు వేదిక అయింది. 1997లో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అక్రమ ఆస్తుల కేసులో అరెస్టయ్యారు. ఆ రోజు చెన్నైలో పోలీసులు ఆమె నివాసాన్ని ముట్టడి చేసి అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు కలిగించింది. ఆమె అరెస్టు దక్షిణ భారత రాజకీయాలకు ఒక మలుపు తెచ్చింది. జాతీయ మీడియా అంతటా ఈ ఘటన ప్రధాన శీర్షికగా మారింది. 1979లో ఇదే రోజున అమెరికా తొలితరం అంతరిక్ష ప్రయోగశాల స్కైలాబ్ భూమిపైకి పతనం అయింది. భూమి ఆకర్షణకు లోనై అది దగ్ధమై పాశ్చాత్య ఆస్ట్రేలియా మరియు భారత మహాసముద్రం ప్రాంతాల్లో తుది మిగులు భాగాలు పడిపోయాయి. అప్పట్లో ఈ వార్త భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో కూడా భయాందోళన కలిగించింది. "స్కైలాబ్ పడిపోతోంది" అన్న ఊహాగానాలు ప్రజల్లో ఆందోళనకు దారితీశాయి.

ఈ తేదీన భారత విజ్ఞాన రంగానికి వెలుగు నిచ్చిన శతేంద్రనాథ్ బోస్ వంటి శాస్త్రవేత్త జన్మించిన దినం కూడా కావడం విశేషం. 1894 జూలై 11న జన్మించిన బోస్, అల్‌బర్ట్ ఐన్‌స్టీన్‌తో కలిసి బోస్–ఐన్‌స్టీన్ గణిత సూత్రాలను అభివృద్ధి చేశారు. ఆయన పేరు మీదే "బోసాన్" అనే ఉపకణాన్ని నామకరణం చేయడం భారత శాస్త్రీయ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పింది. బోస్ స్ఫూర్తి భారత యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శిగా నిలుస్తోంది. జూలై 11న జన్మించిన మరెన్నో విశిష్ట వ్యక్తులలో అమెరికా అధ్యక్షుడు జాన్ క్విన్సీ అడమ్స్, సాహిత్య రచయిత ఇ. బి. వైట్, ఫ్యాషన్ డిజైనర్ జార్జియో ఆర్మానీ వంటి వారు ఉన్నారు. వీరి జన్మదినాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినవే అయినా, భారత దేశానికి శతేంద్రనాథ్ బోస్ జన్మదినం ఎంతో గర్వకారణమైనది. భారతదేశ దృష్టిలో జూలై 11 కేవలం ఒక తేదీ మాత్రమే కాదు – అది జనాభాపై ఆలోచనకు, శాస్త్ర స్ఫూర్తిపై గౌరవానికి, రాజకీయ చైతన్యానికి, భూమి మీద మానవుడి బాధ్యత గుర్తించేందుకు ఓ గుర్తింపు దినంగా నిలుస్తోంది. జనాభా విపరీతంగా పెరుగుతున్న దేశంగా భారతదేశం ఈ దినాన్ని ఉపయోగించుకుని, అవగాహన పెంపు, సమర్థ వనరుల వినియోగం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల వైపు పయనించాల్సిన అవసరం ఉంది. జూలై 11 ఈ విషయాల్ని గుర్తు చేస్తూ, గతానికి గౌరవం, వర్తమానానికి విశ్లేషణ, భవిష్యత్తుకు మార్గదర్శనం చేయగల ప్రత్యేకమైన దినంగా నిలుస్తోంది.

# చక్కని ఆరోగ్యం

## పచ్చి మిరపకాయలు దివ్యౌషధం..



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు. పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా–కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు – దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.



## గొంతునొప్పి వేధిస్తోందా.? ఈ చిట్కాలతో త్వరిత ఉపశమనం..

చాలామంది గొంతునొప్పి లక్షణాలతో బాధపడుతున్నారు. ఇంట్లో సులభంగా దొరికే పదార్థాలతోనే గొంతు నొప్పికి చెక్ పెట్టొచ్చు. ఫ్లూ లేదా ఇతర సమస్యలు కూడా గొంతునొప్పికి కారణం అవుతుంటాయి. యాసిడ్ రిఫ్లక్స్, కడుపుబ్బరం, బి–కాంప్లెక్స్ లోపం, విటమిన్స్ లోపం, ఫోలిక్ యాసిడ్ లోపం, ఐరన్ లోపం కూడా గొంతు నొప్పికి కారణం కావచ్చు. గొంతు నొప్పిని నివారించడానికి తేనె దివ్య ఔషదంగా పని చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు చికాకునూ తగ్గిస్తుంది. ఒక చెంచా అల్లం రసంలో ఒక చెంచా తేనె బాగా కలిపి తీసుకున్నట్లయితే గొంతు నొప్పి త్వరగా తగ్గిపోతుంది. శ్వాసనాళాలలో పేరుకుపోయిన శ్లేష్మం కూడా కరిగిపోతుంది. గోరువెచ్చని నీళ్లలో రాళ్ల ఉప్పువేసి పుక్కిలించినా శ్లేష్మం కరిగిపోతుంది. గొంతు నొప్పికి కారణం అయిన బ్యాక్టీరియాను అంతం చేస్తుంది. దీనివల్ల గొంతు నొప్పి నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెపుతున్నారు. గొంతు నొప్పితో బాధపడేవారు రోజూ రెండు కప్పుల చామంతి టీ తాగితే ప్రయోజనం ఉంటుంది. చామంతి టీ రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వేడినీళ్లలో చామంతి ఆకులు వేసి.. ఆవిరి పీల్చినా గొంతు నొప్పి, జలుబు లక్షణాలు త్వరగా తగ్గుతాయని నిపుణులు సూచిస్తున్నారు.ఒక కప్పు నీటిలో 1 నుంచి 2 టీస్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ కలుపుకుని గంటకు ఒకసారి పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి త్వరగా ఉపశమనం కలుగుతుంది. అయితే ఇది మోతాదులో మాత్రమే వాడాలి. యాపిల్ సైడర్ వెనిగర్ అధిక వినియోగం అనేక సమస్యలకు కారణం. వెల్లుల్లి రెబ్బను నోట్లో పెట్టుకొని పదిహేను నిమిషాల పాటు నములుతూ రసాన్ని మింగుతూ ఉంటే గొంతు నొప్పి తగ్గిపోతుంది. కప్పు నీటిలో అరచెంచా మిరియాలపొడి వేసి మరిగించిన నీటిలో కొద్దిగా బెల్లం వేసి వేడివేడిగా తాగితే గొంతు నొప్పి తగ్గిపోతుంది.

## తక్కువ టైం నిద్రపోతున్నారా.? గుండె సమస్యలు వస్తాయి జాగ్రత్త..



మీరు ఎక్కువ సమయం నిద్రపోతున్నారా? అయితే మీ గుండె పదిలం అంటున్నారు వైద్య పరిశోధకులు. పడుకునే సమయంలో మార్పులు సంభవిస్తే నేరుగా గుండెపై ఎఫెక్ట్ పడుతుందని అంటున్నారు. మరి సరైన నిద్ర లేకపోవడం వల్ల నష్టాలు ఏంటి.? గుండెకు ఎలాంటి సమస్యలు వస్తాయి.? అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలంబియా పరిశోధకులు నిద్ర, గుండె పనితీరుపై పరిశోధనలు జరిపారు శాస్త్రవేత్తలు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం 7 గంటల నుంచి 9 గంటల వరకు నిద్ర పోవాల్సిందేనని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.మధ్య రాత్రిలో ఎక్కుసార్లు మెలకువ వచ్చినా, నిద్రవేళలో చిన్నపాటి తేడా వచ్చినా గుండె అనారోగ్య సమస్యలు ఖాయం! అంటున్నారు ఈ పరిశోధన జరిపిన శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు. అందుకే టైం ప్రకారం నిద్ర అవసరం. మీరు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండాలంటే కచ్చితంగా మంచి నిద్ర అవసరం అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. తాజాగా 35 మంది ఆరోగ్యంగా ఉన్న మహిళలపై 12 వారాలపాటు కొలంబియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. నిద్ర సమయంలో మార్పులు రావడం వల్ల వీరి గుండె ఆరోగ్యంపై ప్రభావం పడినట్లు గుర్తించారు యూనివర్సిటీ పరిశోధకులు. NHS సంస్థ అధ్యయనం ప్రకారం కూడా ప్రతి ఒక్కరికీ రోజుకు 7 గంటల నుంచి 9 గంటల పాటు నిద్ర అవసరమని చెబుతున్నారు. సో.. తెలిసింది కదా. మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అలవాటు చేసుకోవడం ఉత్తమని అంటున్నారు నిపుణులు. లేదంటే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే సరైన నిద్ర అవసరం.

## మూత్రం పసుపు రంగులో వస్తుందా..?



మూత్రం రంగు మనం తీసుకునే ఆహారం, నీరు.. ఆరోగ్యానికి నేరుగా సంబంధించినది. మూత్రం రంగు కొన్నిసార్లు ముదురు రంగులో ఉంటే, భయపడాల్సిన అవసరం లేదు.. కానీ ఇది ప్రతిరోజూ జరుగుతుంటే దానిని విస్మరించకూడదు. చాలా సార్లు, మనం ఉదయం నిద్రలేవగానే.. మూత్రం రంగు లేత పసుపు నుంచి ముదురు పసుపు వరకు ఉండటం మనం చూస్తాము. చాలా మంది దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తారు.. కానీ ఇది శరీరం లోపల జరుగుతున్న కొన్ని ప్రక్రియలకు సంకేతం కావచ్చు. మూత్రం రంగు శరీరంలో ఉన్న నీటి పరిమాణం, ఆహారం, మందులు, ఆరోగ్య సంబంధిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితి అప్పుడప్పుడు సంభవిస్తే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. కానీ ఇది ప్రతిరోజూ జరుగుతుంటే.. దానితో పాటు మంట, దుర్వాసన లేదా ఏదైనా ఇతర లక్షణాలు కూడా కనిపిస్తే.. అలాంటి వాటిని విస్మరించకూడదు. ఇది మీ శరీరంలో విటమిన్లు అధికంగా ఉండటం లేదా ఇన్ఫెక్షన్, డీహైడ్రేషన్ వంటి పరిస్థితిని సూచిస్తుంది. ఉదయం మూత్రం పసుపు రంగులో ఉంటుంది.. ఎందుకంటే శరీరం రాత్రంతా నీరు లేకుండా ఉంటుంది. దీని కారణంగా మూత్రం మరింత గాఢంగా అంటే మందంగా మారుతుంది. దీనితో పాటు, శరీరంలో నీరు లేకపోవడంతో, మూత్రం రంగు మరింత ముదురు రంగులో కనిపిస్తుంది. కొన్నిసార్లు విటమిన్ సప్లిమెంట్లు, ముఖ్యంగా విటమిన్ బి కాంప్లెక్స్ తీసుకోవడం వల్ల మూత్రం పసుపు రంగులోకి మారుతుంది. డీహైడ్రేషన్ కాకుండా, శరీరంలో కొన్ని ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల సంబంధిత సమస్యలు అభివృద్ధి చెందుతున్నాయని ఇది సంకేతం కావచ్చు. ప్రతి సందర్భంలోనూ పసుపు మూత్రం.. వ్యాధికి సంకేతం కానప్పటికీ, అది చాలా కాలం పాటు కొనసాగితే, దానిని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ జైన్ వివరిస్తూ.. నిరంతర పసుపు లేదా ముదురు మూత్రం (యెల్లో యూరిన్) అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. దీనికి అత్యంత సాధారణ కారణం డీహైడ్రేషన్. దీనితో పాటు, ఇది UTI అంటే మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, కామెర్లు లేదా మూత్రపిండాల సమస్యలు లేదా కాలేయ వ్యాధుల సంకేతం కూడా కావచ్చు. బలమైన వాసన, మంట లేదా మూత్రంతో నురుగు వంటిది ఉంటే.. ఇవి ఇన్ఫెక్షన్ సంకేతాలు కావచ్చు.కొన్ని సందర్భాల్లో, డయాబెటిస్ లేదా ప్రోస్టేట్ గ్రంథి సమస్యలు కూడా మూత్రం రంగు, పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి. దీనితో పాటు, గర్భిణీ స్త్రీలలో హార్మోన్ల మార్పుల కారణంగా కూడా మూత్రం పసుపు రంగులో కనిపించవచ్చు. మూత్రం రంగు నిరంతరం మారుతూ ఉంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..

## ఈ సీజనల్ పండుతో ఎన్నో లాభాలు..

అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు చెబుతారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## చేతులు, కాళ్లు చెమటపడుతున్నాయా?



కాలంతో సంబంధం లేకుండా చాలా మందికి చేతలు కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. ఏ పని చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తుంటాయి. దీన్ని సమస్యగానే భావించాల్సి ఉంటుంది. అయితే కొన్ని టిప్స్ పాటిస్తే మాత్రం ఈ సమస్యను నివారించవచ్చు.చేతులు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతున్నవారు చేతులు, కాళ్ళని ఎప్పటికప్పుడు శుభ్రంగా క్లీన్ చేసుకోవలి. హార్డ్ సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడడం వల్ల చాలా వరకూ సమస్యను నివారించవచ్చు. అరికాళ్ళలో చెమట వచ్చే వారు మృదువైన కాటన్ సాక్స్‌లు ధరించాలి. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వడడం వల్ల అందులో ఉండే అస్ట్రింజెంట్ లక్షణాలు అధిక చెమటని తగ్గిస్తాయి. బ్లాక్ టీతో మరెన్నో అనారోగ్య సమస్యలు సమస్యలు కూడా దూరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమిషాల పాటు ఉంచడం ద్వారా అందులోని యాంటీ మైక్రోబియల్ గుణాలు అధిక చెమటను తగ్గిస్తాయి. దీంతో ఈ సమస్య మెల్లగా తొలగిపోతుంది. బేకింగ్ సోడా పేస్టును చేతులు, పాదాలకు అప్లై చేసి 15, 20 నిమిషాలు అలాగే ఉంచి చల్లని నీటితో వాష్ చేయడం ద్వారా ఫలితం ఉంటుంది. నిమ్మరసంలో 2 చెంచాల నీళ్ళు కలిపి అరచేతులు, అరికాళ్ళపై రాసుకోవాలి. దాంతో అరచేతులు, అరికాళ్ళలో చెమట తగ్గిపోయే అవకాశం ఉంటుంది. అరచేతులు, అరికాళ్ళకి అధిక చెమటని నియంత్రించడానికి గంధపు పొడిని వాడొచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. గంధం, రోజ్ వాటర్‌తో మిక్స్ చేసి అరచేతులు, అరికాళ్ళకు అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకుంటే అధిక చెమట సమస్య నుంచి బయటపడే అవకాసం ఉంది.


## గోరు వెచ్చని పాలలో ఎండుద్రాక్షలు కలిపి తాగండి..

### ఈ సమస్యలన్నీ పరార్..!



ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. నిజానికి పాలు, ఎండుద్రాక్ష రెండూ శక్తికి మంచి వనరులు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల రోజు అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే పది నిమిషాల ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. గోరువెచ్చని పాలలో కొన్ని ఎండుద్రాక్షలు కలిపి తాగడం అలవాటు చేసుకుంటే మీకు రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని అంటున్నారు. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఎండుద్రాక్షలో ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటివి దొరుకుతాయి.రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల మంచి నిద్ర వస్తుంది. నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి. ఈ రెండింటిలోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు పాలు, ఎండుద్రాక్షలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. నిజానికి పాలు, ఎండుద్రాక్ష రెండూ శక్తికి మంచి వనరులు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల రోజు అలసట నుండి ఉపశమనం లభిస్తుంది.

# సినిమా



## ప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా.. సెకండ్ హీరో అని చెప్పి మోసం చేశారన్న నటుడు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాజా సాబ్. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాతో పాటు సలార్ 2, కల్కి 2, హనూ రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్స్ జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ప్రభాస్ సినిమాలన్నీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలకు రెడీ అవుతున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఆయన సినిమా కోసం ఈగర్ గ ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ నటించిన సినిమాల్లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్.. దశరద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీలో ప్రభాస్ స్టైలిష్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నాడు. కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ప్రభాస్ సినిమాలో నటించి తప్పు చేశా అని ఓ నటుడు అన్నారు. ఇంతకూ అతను ఎవరో తెలుసా.? బుల్లి తెర నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న నటుల్లో సాగర్ ఒకడు. మొగలిరేకులు' సీరియల్ తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సాగర్. ఇప్పుడు ఆయన హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాగర్ నటిస్తున్న ది 100 సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో సాగర్ మాట్లాడుతూ.. షాకింగ్ విషయం తెలిపాడు. మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడిగా కనిపించాడు సాగర్. అయితే ఆ సినిమాలో తనకు సెకండ్ హీరో పాత్ర అని చెప్పారని.. తీరా సినిమా తీరా సెట్‌కి వెళ్లాక చాలా సీన్లు కట్ చేసేసి చిన్న పాత్ర చేశారని సాగర్ అన్నారు. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకు 15 రోజులు డేట్స్ ఇచ్చా.. కానీ రెండు మూడు రోజులు నాపైన సీన్స్ తీయలేదు.. అప్పుడు నేను వెళ్లి అడిగా రేపటి నుంచి ఉంటాయి అని చెప్పారు. తీరా సీన్స్ చేసే టైంలో నేను డైరెక్టర్ ను అడిగా .. కొన్నిసార్లు క్యారెక్టర్స్ మారుతుంటాయి అర్థం చేసుకోండి అని చెప్పారు. దాంతో నేను చేయను అని వచ్చేశా..



## కొత్త సినిమా అనౌన్స్ చేసిన స్టార్ బాయ్ సిద్దు.. టైటిల్ అదిరిపోయిందిగా..

'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.



## టాలీవుడ్‌లో నెపోటిజం.. ఇక్కడ పనిచేయవు.. మంచు మనోజ్ కామెంట్స్!

సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపించే పదం నెపోటిజం. ఈ పదం ఇటీవల సినీ పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తోంది. ఈ పదానిరి అర్థం మరి సింపుల్‌గా చెప్పాలంటే.. తన కుటుంబం బ్యాక్‌గ్రౌండ్ అండతో స్టార్‌గా ఎదగడమే. ఒక రకంగా బంధుప్రీతి అన్నమాట. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు అలానే వచ్చినప్పటికీ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన ఎదిగిన వాళ్లు కూడా ఉన్నారు. అలా ఎదిగిన వారిలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. అయితే తాజాగా నెపోటిజంపై హీరో మంచు మనోజ్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. సుహాస్ హీరోగా వస్తోన్న ఓ భామ అయ్యో రామా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మంచు మనోజ్ మాట్లాడారు. యూట్యూబ్‌తో కెరీర్ మొదలుపెట్టి హీరో స్థాయికి చేరుకోవడం అంటే మామూలు విషయం కాదని సుహాస్‌పై ప్రశంసలు కురిపించారు. తాను కూడా నెపో కిడ్‌నే అని.. కానీ టీమ్ అంతా కష్టపడితేనే మూవీ సక్సెస్ అవుతుందని తెలిపారు. అయితే టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల ఇంటర్వ్యూలో నెపోటిజం గురించి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గానే మంచు మనోజ్ మాట్లాడి ఉంటారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ..'నేను కూడా నెప్టో కిడ్‌నే. అయితే ఇక్కడ ఆ పప్పులేం ఉడకవు. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే సినిమాల్లో వస్తారంటే అది ఒక రకంగా హెల్ప్ అవుతుంది. నేను కూడా అలానే వచ్చా. నెప్టో కిడ్‌గా చెబుతున్నా.. ఇక్కడ అలాంటివి పనిచేయవు. ఎవరైనా దేకాల్సిందే. ఒక సినిమా సక్సెస్ అనేది.. పెద్ద స్టార్ చేశారా? ఎంత డబ్బు అనేది ముఖ్యం కాదు.. సినిమా ఎప్పటికీ సినిమానే. మనస్ఫూర్తిగా మనం కష్టపడి పనిచేస్తే సినిమా సక్సెస్ అవుతుంది.' అని అన్నారు. కాగా.. మాళవికా మనోజ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రామ్ గోదాల డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఈ చిత్రం ఈ నెల 11న థియేటర్లలో విడుదల కానుంది.

## '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు. సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# స్టాలిన్ చొరవ.. సమసిన మారన్ బ్రదర్స్ గొడవ!



తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి చక్రం తిప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తలనొప్పిగా మారిన కుటుంబ వివాదాన్ని చక్కదిద్దారు. డీఎంకే పార్టీకి ఇబ్బందికరంగా మారిన మారన్ సోదరుల ఆస్తి గొడవకు ముగింపు పలికారు. సరైన సమయంలో కల్పించుకుని అన్నదమ్ముల వివాదాన్ని పరిష్కరించారు. తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ద్రవిడర్ కజగం అధ్యక్షుడు కె వీరమణి, హిందూ దినపత్రిక మాజీ సంపాదకుడు ఎన్ రామ్ సహాయంతో మారన్ సోదరుల మధ్య సయోధ్య కుదిర్చారు. మారన్ కుటుంబంతో పాటు డీఎంకేలోనూ అలజడి రేగకుండా కాచుకున్నారు.

**భారీగా దయా'నిధి'**

ఆస్తుల్లో తనకు రావాల్సిన వాటా కోసం అన్న కళానిధి మారన్‌పై కోర్టుకెక్కిన డీఎంకే ఎంపీ దయానిధి మారన్‌కు భారీగానే నిధి దక్కినట్టు తెలుస్తోంది. దాదాపు రూ. 800 కోట్ల నగదు.. అంతే విలువైన చెన్నైలోని ఎలైట్ బోట్ క్లబ్ ప్రాంతంలో ఎకరం భూమిని పొందారని మారన్ కుటుంబం, డీఎంకే ఉన్నత వర్గాలు వెల్లడించినట్టు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' తెలిపింది. మొత్తానికి దయానిధి మారన్ తాను అనుకున్నది సాధించారని సన్నిహిత వర్గాలు గుసగసలాడుతున్నాయి. ఎందుకంటే ఆస్తుల వివాద పరిష్కారానికి తనకు రూ. 1500 కోట్లు ఇవ్వాలని అంతకుముందు ఆయన డిమాండ్ చేసినట్టు తెలిసింది.

**అసలేంటి గొడవ?**

తన అన్నయ్య కళానిధికి జూన్ ప్రారంభంలో దయానిధి లీగల్ నోటీసు పంపడంతో మారన్ సోదరుల వివాదం బయట ప్రపంచానికి తెలిసింది. సన్ టీవీ నెట్‌వర్క్ షేర్లను అక్రమంగా తన పేరు మీద బదలాయించుకున్నారని దయానిధి ఆరోపించారు. సన్ టీవీ నెట్‌వర్క్ ఒక ప్రైవేట్ కంపెనీగా ఉన్నప్పుడు.. మోసపూరిత వాటా కేటాయింపులు, కార్పొరేట్ దుష్పరిపాలన, ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అన్నపై దావా వేశారు. అయితే దయానిధి రూ.1500 కోట్లు చెల్లించాలని కోరగా, కళానిధి రూ.500 కోట్లు మాత్రమే ఇస్తానని చెప్పడంతోనే ఆస్తుల గొడవ రచ్చకెక్కిందని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, తనపై తమ్ముడు చేసిన ఆరోపణలను కళానిధి కొట్టిపారేశారు. జూన్ 20న స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అధికారికంగా వివరణ ఇచ్చారు. పబ్లిక్ లిస్టింగ్‌కు ముందు సన్ నెట్‌వర్క్ కంపెనీకి చెందిన లావాదేవీలన్నీ చట్టబద్ధంగానే జరిగాయని తెలిపారు. వ్యక్తిగతంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

**స్టాలిన్ చొరవ.. సమసిన గొడవ**

మారన్ సోదరుల మధ్య ఆస్తుల వివాదం ముదిరి పాకాన పడక ముందే పరిష్కరించాలని భావించిన సీఎం స్టాలిన్.. వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి స్వయంగా రంగంలోకి దిగారు. తాను చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఆయన రూటు మార్చారు. తమ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన వీరమణి, ఎన్. రామ్‌లతో మంత్రాంగం నడిపించారు. ఇందులో భాగంగా మూడు దఫాల చర్చలు జరిగాయని.. వాటిలో రెండు వ్యక్తిగతంగా, ఒకటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగాయి. అయితే అన్నదమ్ముల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఈ చర్చలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'మొదట మారన్ కుటుంబానికి వీరమణి ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇతరులు కూడా చేరారు. జూన్ చివరి వారం నుంచి జులై మొదటి వారం వరకు మూడు రౌండ్ల చర్చలు జరిగాయి. వివాదం గురించి ఇరు వర్గాలు మీడియాతో మాట్లాడకుండా ఉండాలని, సమస్య పరిష్కార దిశగా ముందుకు సాగాలని మధ్యవర్తులు సూచించార'ని ఆ వర్గాలు తెలిపాయి. ఈ వివాదం కారణంగా డీఎంకే, మారన్ కుటుంబానికి ప్రతిష్టకు కలిగే భంగం.. ఎక్కువ కాలం వ్యాజ్యం కొనసాగడం వల్ల కలిగే నష్టం, కోర్టు ఖర్చుల గురించి కూడా చర్చల్లో పెద్దలు ప్రస్తావించినట్టు సమాచారం.

**వారిద్దరే ఎందుకు?**

మారన్ సోదరుల ఆస్తుల గొడవ పరిష్కారానికి ఎంకే స్టాలిన్ వ్యూహాత్మకంగా రాజకీయ కురువ-ద్ధుడైన వీరమణి, ప్రఖ్యాత జర్నలిస్ట్ ఎన్. రామ్‌లను ఎంచుకున్నారు. ఈ డిసెంబర్‌లో 93వ ఏట అడుగుపెట్టనున్న వీరమణి తమిళ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నాయకుడు. అంతేకాదు ద్రవిడ ఉద్యమంలో గౌరవనీయమైన వ్యక్తిగా ఆయన గుర్తింపు ఉంది. ఇంకో కీలక అంశం ఏమిటంటే సన్ నెట్‌వర్క్‌తో ఆయన ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవు. స్టాలిన్ కుటుంబానికి మాత్రం ఇందులో 20 శాతం వాటా ఉంది. మారన్ కుటుంబానికి బంధువైన సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్ సైద్ధాంతికంగా డీఎంకేకు దగ్గరగా ఉన్నారు. మీడియాలో విశ్వసనీయత ఆధారంగా మధ్యవర్తిత్వానికి ఆయనను స్టాలిన్ ఎంచుకున్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ వివాదం పార్టీకి తలనొప్పిగా మారే అవకాశం ఉందన్న భావనతో పరిస్థితిని చక్కదిద్దడానికి స్టాలిన్ జోక్యం చేసుకున్నారని డీఎంకే నేత ఒకరు వెల్లడించారు.

**వేర్వేరు రంగాల్లో..**

కళానిధి, దయానిధి తండ్రి దివంగత మురసోలి మారన్ కరుణానిధి మేనల్లుడు. డీఎంకే పార్టీ అండతో ఆయన పలు పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆయన బతికున్నంత కాలం మారన్ కుటుంబంలో ఎటువంటి పొరపొచ్చాలు లేవు. ఇద్దరు కుమారులు వేర్వేరు రంగాల్లోకి ప్రవేశించి ముందుకెళ్లారు. కళానిధి 1993లో సన్ టీవీని ప్రారంభించి ప్రాంతీయ టెలివిజన్ మార్కెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. దయానిధి మారన్ తండ్రి వారసత్వాన్ని ఉపయోగించుకుని రాజకీయాల్లోకి ప్రవేశించి 2000లో కేంద్ర టెలికాం మంత్రి అయ్యారు.

**అక్కడి నుంచే మొదలు..**

మారన్ కుటుంబ వార్తాపత్రిక దినకరన్ కార్యాలయంపై 2007లో డీఎంకేలోని ఎంకే అళగిరి మద్దతుదారులు దాడికి పాల్పడడం అప్పట్లో సంచలనంగా మారింది. స్టాలిన్‌ను కరుణానిధి రాజకీయ వారసుడిగా పేర్కొంటూ దినకరన్ పేపర్‌లో రావడంతో కోపోద్రిక్తులైన అళగిరి మద్దతుదారులు హింసాత్మకంగా స్పందించారు. పెద్ద కొడుకునైన తనను కాదని స్టాలిన్‌ను రాజకీయ వారసుడిగా వర్ణించడంతో అళగిరి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య దూరం కొనసాగుతోంది. తాజాగా మారన్ సోదరులు ఆస్తుల కోసం కోర్టుకెక్కడం తమిళ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్ అయింది.

# గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!



గుండె సమస్యలతో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్న ఉదంతాలు నిత్యం చూస్తున్నాం. కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు. ఈ కథనాలు జనాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందునా 25-40 మధ్యవయసున్న వాళ్లే ఎక్కువగా ఉండడం తీవ్ర చర్చనీయాంశమైంది. దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న వ్యక్తులు, ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని వ్యక్తులు.. ఒక్కసారిగా కుప్పకూలిపోయి ప్రాణం విడుస్తున్నారు. హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు. దీంతో కొందరు ఎలాంటి లక్షణాలు లేకున్నా పోటు తప్పదని అంచనాకి వస్తున్నారు. ఈ క్రమంలో.. ముందస్తుగా గుండె పరీక్షలు చేయించుకుంటున్నారు. కర్ణాటక మైసూర్‌లోని ప్రముఖ జయదేవ ఆస్పత్రికి గత మూడు నాలుగు రోజుల నుంచి వేలమంది జనం క్యూ కట్టారు. ఓపీ కోసం వేకువ జాము నుంచే ఆస్పత్రి వద్ద పడిగాపులు పడుతున్నారు. క్యూ లైన్‌లలో కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు. మైసూర్‌తో పాటు బెంగళూరు బ్రాంచ్ ముందు కూడా ఇదే పరిస్థితి. జయదేవ ఆస్పత్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అటానమస్ ఆస్పత్రి.

అయితే మీడియా కథనాలతో, సోషల్ మీడియా ప్రచారాలతో ఆందోళన చెందవద్దని జయదేవ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కేఎస్ సదానంద ప్రజలకు సూచిస్తున్నారు. "జనాలు అంతా ఒక్కసారిగా ఇక్కడికి ఎగబడినంత మాత్రాన.. సమస్య పరిష్కారం కాదు. కేవలం పరీక్షలు చేసుకున్నంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలాంటి ఊహాగానాలకు అతిగా స్పందించొద్దు. మీరు ఆస్పత్రులకు ఎగబడడం వల్ల.. అత్యవసర పరిస్థితి ఉన్న రోగులకు చికిత్సలో అంతరాయం కలగవచ్చు. కేవలం వైద్య పరీక్షలు చేయించుకున్న మాత్రాన సమస్య పరిష్కారం కాదు. మంచి ఆహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని సూచించారాయన. హసన్ మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటిపై విచారణకుత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా నివేదికను సమర్పించింది కూడా. అదే సమయం కోవిడ్ వ్యాక్సిన్‌ల పనితనం గురించి ఆయన అనుమానాలు వ్యక్తం చేయగా.. కేంద్ర ఆరోగ్య శాఖ పలు అధ్యయనాలను ప్రస్తావిస్తూ ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

# ఇందిరాగాంధీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణిస్తూ.. దాని నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అంటూ ఓ విమర్శనాత్మక వ్యాసాన్ని రాశారాయన. ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. ఆ చీకటి అధ్యాయం నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో స్వేచ్ఛను హరించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు.. అంటూ ఎమర్జెన్సీకి యాభై ఏళ్లు పూర్తైన సందర్భంగా "ప్రాజెక్టు సిండికేట్" అనే వెబ్‌సైట్‌లో ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ ఆర్టికల్ రాశారు. దేశంలో అంతర్గత గందరగోళాన్ని తొలగించడానికి, బయటి నుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి ఎమర్జెన్సీలాంటి కఠినమైన నిర్ణయం తప్పనిసరి అని ఆమె(ఇందిరాగాంధీని ఉద్దేశించి..) భావించారు. కానీ, ఈ విధానాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి, అణచివేతతో కూడిన స్థితిలోకి ప్రజలను నెట్టివేశాయి అని పేర్కొన్నారాయన. అయితే స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఎంత ప్రమాదకరమో, ప్రజల జీవితాలపై ఎంత తీవ్ర ప్రభావం చూపవచ్చో అంటూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఆయన పలు విమర్శలు చేశారు. 21 నెలలపాటు పౌర హక్కులను హరించి వేశారు. సంజయ్ గాంధీ నేతృత్వంలో బలవంతపు వాసెక్టమీ కార్యక్రమాలు.. పేద ప్రాంతాల్లో అమలయ్యాయి. ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాలు కూల్చివేయబడ్డాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. న్యాయవ్యవస్థ ఒత్తిడికి లోనై, హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేసింది. ఈ చర్యలు "అత్యధిక అధికారాన్ని" ఎలా దుర్వినియోగం చేయవచ్చో చూపించాయి. ఫలితంగా.. ప్రజలు 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని తిరిగి స్థాపించారు అని తన వ్యాసంలో థరూర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీని కేవలం భారత చరిత్రలోని చీకటి అధ్యాయంగా గుర్తుపెట్టుకోవడం కాకుండా, దాని నుంచి పాఠాలను నేర్చుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది అది అపురూపమైన వారసత్వం. దానిని నిరంతరం పోషిస్తూ.. పరిరక్షించుకోవాలి. ఈ విషయం ప్రజలందరికీ ఎప్పటికీ గుర్తుండేలా చేయాలి. చరిత్ర మళ్లీ పునరావృతం కాకుండా.. స్వేచ్ఛను నిలుపుదాం అంటూ వ్యాసం ముగించారాయన. 2020లో.. జీ23 పేరిట విడుదలైన లేఖ కాంగ్రెస్‌లో కలకలం రేపింది. శశిథరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. అప్పటి నుంచి థరూర్‌కు, కాంగ్రెస్ అధిష్టానానికి గ్యాప్ మొదలైంది. తిరిగి.. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఈ గ్యాప్ మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025లో.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. అయితే థరూర్‌పై చర్యలు ఉండబోవని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఇప్పటికే స్పష్టం చేశారు. ఈలోపే ఏకంగా ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తప్పుబడుతూ మరో వ్యాసం రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటివ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా



**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. "సీఎంగా నేను ఐదేళ్లు ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

## ఈ టైంలో సవరణ ఎందుకు..



**న్యూఢిల్లీ:** బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేద ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కూడా చేపట్టాయి. ఓటర్ల జాబితా సవరణ సమయంలో.. ప్రజల వద్ద ఉన్న ఆధార్, రేషన్ కార్డు,ఓటరు కార్డులను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఓటర్లను రీవెరిఫై చేసే సమయంలో ఈ మూడు కార్డులను గుర్తింపుగా తీసుకోవాలని కోర్టు సూచించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై స్టే విధించడం లేదని కోర్టు చెప్పింది. జూలై 28వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ జరగనున్నది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.